విశాలాంధ్ర

ఏలూరు, పశ్చిమ గోదావరి
కాకినాడ, కోనసీమ
తూర్పుగోదావరి

గురువారం 18 సెప్టెంబరు 2025   8 పేజీలు

జూన్‌లోగా టిడ్కో ఇళ్లు

పురపాలకశాఖా మంత్రి నారాయణ

విశాలాంధ్ర ప్రతినిధి -ఏలూరు : రాష్ట్రంలో పేదలకు అందించేందుకు నిర్మిస్తున్న టిడ్కో గృహాలను పూర్తి చేసి ఈ ఏడాది డిసెంబర్ నెల నుండి 2026 సంవత్సరం జూన్ నాటికి దశల వారీగా అందిస్తామని రాష్ట్ర పురపాలక శాఖా మంత్రి పొంగూరు నారాయణ చెప్పారు. స్థానిక పోణంగిలోని టిడ్కో గృహాల సముదాయాలను కలెక్టర్ కె. వెట్రిసెల్వి, ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య, ఏలూరు నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు, వివిధ ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి మంత్రి నారాయణ పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి ▶మిగతా 2లో..

స్వచ్ఛత హీ సేవాలో అగ్రగామిగా జిల్లా

ఎంపీ పురంధేశ్వరి

విశాలాంధ్ర - రాజమండ్రి సిటీ : స్వచ్ఛత హీ సేవా- 2025 కార్యక్రమం అమలులో జిల్లాను అగ్ర గామిగా నిలుపుదామని ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి, జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. బుధవారం నగరపాలక సంస్థ కార్యాలయం నుంచి ఆజాద్ చౌక్ వరకు స్వచ్ఛతాహి సేవా పురస్కరించుకుని భారీ ర్యాలీ నిర్వహించారు. జెండా ఊపి ఎంపీ పురంధరేశ్వరి ర్యాలీని ప్రారంభించగా జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్లాస్టిక్ నిషేధం, పరిసరాల పరిశుభ్రత, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం స్వచ్ఛ భారత్ పై ప్రజలకు అవగాహన కల్పించేలా ప్లకార్డులను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ తమ ఇల్లు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం అలవాటు చేసుకోవాలన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాలను విస్తృతంగా చేపడతామన్నారు. పారిశుధ్య నిర్వహణకు ప్రజారోగ్య కార్మికులు ఉన్నప్పటికీ ప్రజల భాగస్వామ్యం ఉంటేనే మెరుగైన ఫలితాలు సాధ్యమవుతాయని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపుమేరకు స్వచ్ఛత హీ సేవా

కార్యక్రమాన్ని నేటి నుండి అక్టోబరు 2 వరకు జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పరిసరాల పరిశుభ్రత, ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తూ ఇటువంటి కార్యక్రమాలలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా పాల్గొనాలని కోరారు. అప్పుడే గాంధీజీ కలల కన్న స్వచ్ఛ భారత్ సాధ్యమవుతుందని వివరించారు. ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ, మహాత్మా గాంధీ స్ఫూర్తితో ప్రతి ఏడాది స్వచ్ఛత కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన సమాజాన్ని అందించడమే మన అందరిపై ఉన్న గురుతర బాధ్యత అని ▶మిగతా 2లో..

తల్లి ఆరోగ్యం...కుటుంబానికి సంతోషం

- కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాసవర్మ
- 'స్వస్థ నారీ సశక్త్ పరివార్ అభియాన్" ప్రారంభం

విశాలాంధ్ర -భీమవరం: తల్లి ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం అంతా ఆరోగ్యంగా ఉంటుందని, మహిళల ఆరోగ్య పరిరక్షణకు "స్వస్థ నారీ సశక్త్ పరివార్ అభియాన్" కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ అన్నారు. బుధవారం ఆకివీడు కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో "స్వస్థ నారీ సశక్త్ పరివార్ అభియాన్" కార్యక్రమాన్ని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ, రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి కనుమూరి రఘురామ కృష్ణంరాజు, కలెక్టర్ చదలవాడ నాగరాణి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో కేంద్ర మంత్రి మాట్లాడుతూ భారత ప్రధాని జన్మదినాన్ని పురస్కరించుకుని నేడు "స్వస్థ నారీ సశక్త్ పరివార్ అభియాన్" కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్టు తెలిపారు. కేంద్రం, రాష్ట్రంలోని ఎన్డీఏ ప్రభుత్వాలు మహిళలకు సంబంధించి అనేక పథకాలను అమలు చేస్తున్నాయన్నారు.

తల్లి ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందన్నారు. శాసన సభ ఉపసభాపతి కనుమూరి రఘురామ కృష్ణం రాజు మాట్లాడుతూ కుటుంబంలో మహిళ బాగుంటే ఆ కుటుంబం అంతా బాగుంటుందనే లక్ష్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా మహిళల ఆరోగ్య పరిరక్షణ కోసం ఓ ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించనున్నదన్నారు. కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ సెప్టెంబరు 17వ తేదీ నుంచి అక్టోబరు 2వ తేదీ వరకు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో మహిళలకు, ఆడపిల్లలకు 14 అంశాలలో వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్టు తెలిపారు. మహిళ ఆరోగ్యం ▶మిగతా 2లో..

కలెక్టరేట్‌లో విశ్వకర్మ జయంతి

విశాలాంధ్ర-ఏలూరు: విశ్వకర్మను ప్రపంచంలోనే మొట్టమొదటి వాస్తుశిల్పిగా భావిస్తారని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి పేర్కొన్నారు. విశ్వకర్మ జయంతి సందర్భంగా బుధవారం స్థానిక కలెక్టరేట్ గౌతమీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విశ్వకర్మ కృష్ణుడు పరిపాలించిన పవిత్రమైన ద్వారకా నగరాన్ని, పాండవుల కోసం ఇంద్రప్రస్థ రాజభవనాన్ని నిర్మించడంతోపాటు, దేవతలకు అనేక అద్భుతమైన ఆయుధాలను తయారు చేశారన్నారు. గ్రామీణ వ్యవస్థలో కుల వృత్తులు ఎంతో కీలకమైనవన్నారు. సంప్రదాయ కళా వైపుణ్యాలను కలిగిన వారికి ప్రయోజనం ▶మిగతా 4లో..

అభివృద్ధి పనులు వేగవంతం

కలెక్టర్ షణ్మోహన్

విశాలాంధ్ర - కాకినాడ : పిఠాపురం నియోజకవర్గంలో జాతీయ ఉపాధి హామీ పథకం నిధులతో చేపట్టిన పనులను వేగవంతం చేసి, సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. బుధవారం కాకినాడ కలెక్టరేట్‌లో పిఠాపురం నియోజకవర్గ

పరిధిలో జరుగుతున్న పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్ షణ్మోహన్, ట్రైనీ కలెక్టర్ మానీషా, పిఠాపురం ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ అధికారులు, డ్వామా, పంచాయతీరాజ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ ▶మిగతా 2లో..

పేదల సొంతింటి కల సాకారం

విశాలాంధ్ర - తూర్పుగోదావరి : కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రధానమంత్రి ఆవాస యోజన -అర్బన్ 2.0 అంగీకార బ్రోచర్‌ను తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి బుధవారం కలెక్టర్ ఛాంబర్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ పథకం ద్వారా అర్హులైన పేదలకు సొంతింటి కల సాకారం కానుందన్నారు. ఇందుకు సంబంధించి లబ్ధి దారులు అక్టోబర్ 31లోగా వారి అంగీకారం తెలియచేయాలని పేర్కొన్నారు. జిల్లాలోని 3 పట్టణాల్లో ఈ దశలో మొత్తం 757 క్రొత్త ఇళ్లు మంజూరయ్యాయన్నారు. రాజమహేంద్రవరం అర్బన్ -465, కొవ్వూరు అర్బన్ - 172 , నిడదవోలు అర్బన్- 120 ఉన్నట్లు తెలిపారు. ఒక్కో యూనిట్ విలువ రూ.2.50 లక్షలు

కాగా, అందులో రూ.1.50 లక్షలు కేంద్రం రూ.1.00 లక్షలు రాష్ట్ర ప్రభుత్వం భాగస్వామ్యంగా కేటాయిం చిందని తెలిపారు. ప్రధానమంత్రి ఆవాస యోజన-అర్బన్ 1.0లో ఇప్పటికే 3 మున్సి పాలిటీలలో వివిధ దశల్లో ఉన్న 4,932 ఇళ్ల పనులను 2026 మార్చి నాటికి పూర్తి చేయాలని కేంద్రం ఆదేశించిందన్నారు. త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా జరగబోయే 3 లక్షల ఇళ్ల గృహప్రవేశాలలో భాగంగా జిల్లా కు నిర్దేశించిన 10,794 గృహాల నిర్మా ణాలు పూర్తి చేయాలని, ఆమేరకు సన్నద్ధం కావాలని సూచించారు. 2025 సెప్టెంబర్ 4 నుండి అక్టోబర్ 31 వరకు కొనసాగనున్న ఈ ప్రచార ప్రధాన లక్ష్యాలు ప్రజల్లో అవగాహన పెంచడం, దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయడం, ఇళ్ల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయించడం పట్టణ వాసులకు గృహ ప్రయోజనాలను అందించడం ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో పిడి హౌసింగ్ బుజ్జి, రాజమహేంద్రవరం, కొవ్వూరు మున్సిపాలిటీల కార్య నిర్వాహక ఇంజనీర్లు, ఐటి పర్సన్, హౌసింగ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మహిళలు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి

విశాలాంధ్ర-కొయ్యలగూడెం : మహిళల ఆరోగ్యాన్ని పరిరక్షించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం ద్వారా బలమైన కుటుంబం కోసం మహిళలంతా తమ ఆరోగ్య పరీక్షలు చేయించుకొని వైద్యులు ఇచ్చిన సూచనల మేరకు మందులు వాడాలని టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కమిటీ కార్యదర్శి గంగిరెడ్ల మేఘలాదేవి పేర్కొన్నారు. మండల కేంద్రమైన కొయ్యలగూడెం పట్టణంలో మండల మహిళా సమాఖ్య భవనం వద్ద బుధవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారి తస్లీమా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్వస్థ్ నారి సశక్త్ పరివార్ అభియాన్ మెడికల్ క్యాంపును మేఘలాదేవి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ వైద్య శిబిరంలో స్త్రీలకు సంబంధించిన అన్ని రకాల వ్యాధులకు పరీక్షలు నిర్వహించి, వ్యాధి నిర్ధారణ చేసి ప్రభుత్వ వైద్యులు మందులు అందజేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గంజిమల రామా రావు, పంటి డాక్టర్ శ్రీనివాస్, ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

జాబ్‌మేళాలో విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపిక

విశాలాంధ్ర-లింగపాలెం: ధర్మాజీగూడెం శ్రీ సాయి డిగ్రీ కళాశాలలో వివిధ కంపెనీల వారు జాబ్ మేళా నిర్వహించారు. ఈజాబ్ మేళాలో శ్రీ సాయి డిగ్రీ కళాశాలకు చెందిన 44 మంది విద్యార్థినీ విద్యార్థులు ఎంపికయ్యారు. శ్రీసాయి కాలేజీ విద్యార్థులు ఉత్తమ కంపెనీలలో ఉద్యోగాలకు ఎంపికవ్వడం సంతోషంగా ఉందని, ఉత్తమ విద్యను అందించడం వల్లే విద్యార్థులు మంచి ప్లేస్‌మెంట్స్ అందుకున్నారని కళాశాల డైరెక్టర్లు బి.విజయ్, ఎం.పవన్ కుమార్ తెలిపారు.

జీలుగుమిల్లి సొసైటీ చైర్ పర్సన్‌గా సత్యనారాయణ రాజు

విశాలాంధ్ర - జీలుగుమిల్లి : జీలుగుమిల్లి సొసైటీ చైర్ పర్సన్ గా సరిపల్లి సత్య నారాయణ రాజు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఎరువులు, విత్తనాలు, రుణ సదుపాయాలు అందేలా తన వంతు కృషి చేస్తానని అన్నారు. ములగలంపల్లి, దర్భగూడెం సొసైటీ చైర్ పర్సన్‌లుగా గంగిరెడ్డి రాఘవయ్య, అక్కిశెట్టి విజయ్ ప్రసాద్ తోపాటు మూడు సొసైటీల డైరెక్టర్లు బాధ్యతలు స్వీకరించారు . ఈ కార్యక్రమంలో పి ఎస్ రాజు, కే సాయిరాజు, కృష్ణారెడ్డి, పెద వెంకటరావు, చిట్టిబాబు, పృథ్వీరాజ్, సరిపల్లి బాబు, జీలుగుమిల్లి సొసైటీ ఇన్చార్జి కార్యదర్శి పి.జ్యోతిర్మయి, కూటమి నాయకులు బి. రాజబాబు, జి. అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విజన్ ఉన్న నాయకుడు మోదీ

విశాలాంధ్ర - కలిదిండి: భారత దేశ గౌరవ ప్రతిష్ఠతను ప్రపంచానికి చాటి చెప్పిన విజన్ ఉన్న నాయకుడు మోదీ అని శాసనసభ్యులు డాక్టర్ కామినేని శ్రీనివాస్ తెలిపారు. బుధవారం కైకలూరు రోడ్డులో స్టేట్ బ్యాంకు వద్ద ప్రధాని నరేంద్ర దామోదర్‌దాస్ మోదీ 75వ పుట్టినరోజు పురస్కరించుకొని బీజెపి నాయకుల ఆధ్వర్యంలో బీజేపీ జెండా ఎగరవేసి, స్వీట్లు పంచి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు అంకాల దుర్గాప్రసాద్, టీడీపీ మండల అధ్యక్షులు పోకల జోగిరాజు తదితరులు పాల్గొన్నారు.

వేగవంతం కావాలి

(1వ పేజీ తరువాయి)

పిఠాపురం, గొల్లప్రోలు, యు కొత్తపల్లి మండలాల పరిధిలో జాతీయ ఉపాధి హామీ పథకం నిధులతో చేపట్టిన సీసీ రోడ్లు, డ్రైన్లు, పశువుల షెడ్లు, నీటి కుంటలు ఇతర పనులు చేపట్టినట్టు తెలిపారు. అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి ఈ పనులన్నింటిని వేగవంతం చేసి వినియోగంలోకి తీసుకురావాలన్నారు. ఇందుకు డ్వామా, పంచాయతీరాజ్, పాడా అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. సమావేశంలో డ్వామా పీడీ ఎ. వెంకటలక్ష్మి, ఇన్చార్జి పాడా పీడీ పి. వేణుగోపాలరావు, ఏపీడీ వసంత మాధవి, పంచాయతీరాజ్ ఎస్ఈ ఎవిఎస్ శ్రీనివాసు, ఇతర ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కుటుంబానికి సంతోషం

(1వ పేజీ తరువాయి)

బలపడితే కుటుంబం మొత్తం సంతోషంగా ఆరోగ్యంగా ఉండగలదనేది ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు, కిశోర బాలికలకు స్క్రీనింగ్, రక్తపోటు, మధుమేహం, క్యాన్సర్ వంటి వ్యాధులను ముందుగానే గుర్తించడం, నోటి క్యాన్సర్, రొమ్ముక్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ పరీక్షల నిర్వహణ, రిఫరల్ సేవలు అందించడం, కిశోర బాలికలకు, మహిళలకు రక్తహీనత పరీక్షల నిర్వహణ, చికిత్సలు చేయడం, క్షయపరీక్ష, పిల్లల్లో సికిల్‌సెల్ అనీమియాను గర్తించి వైద్య సేవలు అందించడం, గర్భిణీ ప్రసూతి పరీక్షలు, పిల్లలకు టీకా సౌకర్యం, గర్భవతుల పరీక్షల నిర్వహణ పోషకాహారం ఆవశ్యకత గురించి వివరించనున్నారన్నారు. జిల్లాలో మొత్తం 471 ప్రాంతాల్లో వైద్య శిబిరాల ఏర్పాటుకు ప్రణాళికను సిద్ధం చేసినట్టు కలెక్టర్ తెలిపారు. అనంతరం ప్రధాని మోదీ జన్మదిన సందర్భంగా కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ కేకును కట్ చేశారు. అనంతరం గర్భిణీలకు సీమంతం చేశారు. కార్యక్రమంలో ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి. గీతా బాయి, ఐసిడిఎస్ పిడి డి.శ్రీలక్ష్మి, డిసిహెచ్ఎస్ పి.సూర్యనారాయణ, ఎన్టీఆర్ ట్రస్ట్ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ కీర్తి శ్రవణ్, హాస్పటల్ సూపరింటెండెంట్ గీత భవాని తదితరులు పాల్గొన్నారు.

ఆగిరిపల్లిలో : స్వస్థ్ నారి స్వశక్తి పరివార్ అభియాన్‌ను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి అన్నారు. ఆగిరిపల్లి గ్రామ పీహెచ్‌సీలో ఏర్పాటు చేసిన స్వస్థ్ నారి స్వశక్తి పరివార్ అభియాన్ ప్రత్యేక వైద్య శిబిరంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పార్థసారధి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా కుటుంబ సంక్షేమ శాఖ ద్వారా సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వ తేదీ వరకూ రెండు వారాల పాటు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. దీన్ని ప్రతీ మహిళా సద్వినియోగం చేసుకోవాలనన్నారు. తద్వారా మహిళల ఆరోగ్యాన్ని కాపాడి కుటుంబం బలపరిచే లక్ష్యం తో ప్రణాళికలు సిద్ధం చేసినట్టు తెలిపారు. వైద్య శిబిరాల్లో మహిళలకు ఉచిత రక్త, షుగర్, బి, పి, కేన్సర్, బ్రెస్ట్ కేన్సర్ వంటి అనేక పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు.

కిశోర బాలికలలో హిమో గ్లోబిన్ పరీక్షలు చేయడం, రక్త హీనతఉన్న వారికి చికిత్స చేస్తారన్నారు ఈ ప్రత్యేక మహిళా వైద్య శిబిరాలు జిల్లాలోని 58 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు,18 పట్టణ ఆరోగ్య కేంద్రాలు, సామాజికఆరోగ్య కేంద్రాలు, అన్ని ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలలో నిర్వహిస్తారని తెలిపారు. కార్యక్రమంలో సబ్ కలెక్టర్ వినూత్న, ఎంపీడీవో భార్గవి, ఎమ్మార్వో ప్రసాద్,వైద్య ఆరోగ్య శాఖధికారులు, తదితరులు పాల్గొన్నారు.

అగ్రగామిగా జిల్లా

(1వ పేజీ తరువాయి)

పేర్కొన్నారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ పి.వి. రామలింగేశ్వర్, డిప్యూటీ కమిషనర్ ఎస్. వెంకట రమణ, సెక్రటరీ శైలజ వల్లి, ఎంహెచ్ఓ వినూత్న, సిటీ ప్లానర్ కోటయ్య, మేనేజర్ ఎం.డి. అబ్దుల్ మాలిక్, రెవిన్యూ ఆఫీసర్ సిహెచ్. శ్రీనివాసరావు, ఇతర అధికారులు, పలువురు ప్రజా ప్రతినిధులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

టిడ్కో ఇళ్లు

(1వ పేజీ తరువాయి)

నారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలోని పేద లకు దశల వారీగా డిసెంబర్ నుండి జూన్ నాటికి టిడ్కో ఇళ్లను అందిస్తామన్నారు. రాష్ట్రంలో 160 ప్రదేశాలలో గృహాల సముదాయాలను నిర్మిస్తున్నామని, వాటిలో 80 ప్రాంతాలలో పనులు పూర్తి దశలో ఉన్నాయన్నారు. మిగిలిన ప్రదేశాలలో కూడా పనులు పూర్తిచేసి లబ్ధిదారులకు అందిస్తామ న్నారు. 430, 365 చదరపు అడుగుల విస్తీర్ణం గల టిడ్కో గృహాలను డిసెంబర్ నాటికి పూర్తిచేసి అందిస్తామని, 2026 మార్చి, జూన్ నాటికి మిగిలిన ఇళ్లను పూర్తిచేసి లబ్ధిదారులకు అందిస్తామన్నారు. టిడ్కో కాలనీలో రోడ్లు, డ్రైనేజి, విద్యుత్, త్రాగునీరు వంటి మౌలిక సదుపాయాలు పూర్తి స్థాయిలో ఏర్పాటు చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. మంత్రి వెంట జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి, ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య, నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు ఆర్డీఓ అచ్యుత్ అంబరీష్, ఏలూరు నగరపాలక సంస్థ కమిషనర్ ఎ.భాను ప్రతాప్, డిప్యూటీ మేయర్ పప్పు ఉమామహేశ్వరరావు, కో-ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్.పెదబాబు, ఏలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ మామిళ్లపల్లి పార్థసారధి, ఏలూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, చోడే వెంకటరత్నం, స్థానిక కార్పొరేటర్, నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

నవంబర్ 13 నుంచి సత్యసాయి జయంతి ఉత్సవాలు

విశాలాంధ్ర -ఏలూరు: నవంబర్ 13 నుండి 24వ తేదీ వరకు భగవాన్ సత్య సాయిబాబా జన్మదినం సందర్భంగా శతవార్షిక ఉత్సవాలు నిర్వహించనున్నట్టు భగవాన్ శ్రీ పుట్టపర్తి సత్య సాయిబాబా సేవా సంస్థల రాష్ట్ర అధ్యక్షులు ఆర్.లక్ష్మణరావు తెలిపారు. స్థానిక రామకృష్ణాపురం సత్యసాయి ప్రాంగణంలో జరిగిన విలేకరుల సమావేశంలో లక్ష్మణరావు మాట్లాడుతూ నవంబర్ 23వ తేదీ భగవాన్ శ్రీసత్య సాయిబాబా జన్మదినం సందర్భంగా పుట్టపర్తి ప్రశాంతి నిలయంలో ఘనంగా ఉత్సవాలు నిర్వహిస్తు న్నామని, ఈ ఉత్సవాలకు దేశ విదేశాల నుండి 15 లక్షల మంది రానున్నట్టు తెలిపారు. ఉభయ తెలుగు రాష్ట్రాలు రాష్ట్ర ఉత్సవా లుగా నిర్వహించడానికి ప్రత్యేక జీవో జారీ చేసిందని పేర్కొ న్నారు. శత వార్షికోత్సవాల సందర్భంగా అంతర్జాతీయంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ప్రకటించారు. శ్రీసత్యసాయి సేవా సంస్థల ఏలూరు జిల్లా అధ్యక్షులు కె.శశి శేఖరరావు మాట్లాడుతూ గ్రామసేవే రామసేవ అనే విధంగా జిల్లా వ్యాప్తంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నా మన్నారు. శ్రీ సత్యసాయి సేవా సంస్థల ద్వారా ఇప్పటికే ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు సహాయ సహకారాలు అందిస్తున్నట్లు తెలిపారు. విద్య,వైద్య రంగాలలో తమ వంతు సహకారం అందిస్తూ, ఉచిత వైద్యశిబిరాలు నిర్వహించి పేదలకు ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 40 కేంద్రాలలో తమ సంస్థ విశిష్ట సేవలు అందిస్తుందన్నారు. ఈ విలేకరుల సమావేశంలో శ్రీసత్యసాయి సేవా సంస్థల ప్రతినిధులు కె.వెంకటేశ్వరరావు, శోడిశెట్టి శాంత కుమార్, చిన్నం బాజి, పైడేటి రామారావు, మూర్తి, ఎంవిఎం ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన రాయంకుల

విశాలాంధ్ర- లింగపాలెం: ఛత్తీస్‌గఢ్ పరిశ్రమల శాఖ మంత్రి లఖన్ లాల్ దేవాంగన్‌ను మఠంగూడెంకు చెందిన రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు రాయంకుల చక్రధరరావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా వీరు బీజేపీకి సంబంధించిన వివరాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు.

మహిళలు ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలి

విశాలాంధ్ర-లింగపాలెం: మహిళల ఆరోగ్యంపై వైద్యులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎమ్మెల్యే రోషన్ కుమార్ తెలిపారు. లింగపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మహిళల ఆరోగ్యం, పరిరక్షణ కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైద్యులకు, సిబ్బందికి తెలిపారు. మహిళా ఆరోగ్య శిబిరాలను గ్రామాలలో నిర్వహించాలని కోరారు. ఈ సందర్భంగా క్షయవ్యాధిగ్రస్తులకు నిక్షయ మిత్రాలు విరాళంగా ఇచ్చిన పోషకాహార కిట్లను ఎమ్మెల్యే రోగులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు రాజశేఖర్, నయిమిష, వైద్య సిబ్బంది,కూటమి నాయకులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే లింగపాలెం మండల పర్యటన భాగంగా ధర్మాజీ గూడెం లోని విశ్వకర్మ జయంతిని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు,మహిళలు పాల్గొన్నారు.

సీఆర్టీలను క్రమబద్ధీకరించాలి

విశాలాంధ్ర - బుట్టాయిగూడెం : కాంట్రాక్టు రెసిడెన్షియల్ ఉపాధ్యాయులను (సిఆర్టి) క్రమబద్ధీకరించాలని కోరుతూ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల కాంట్రాక్టు రెసిడెన్షియల్ టీచర్స్ (సిఆర్టి) అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఎమ్మెల్యే చిర్రి బాలరాజుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కలుము వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఐటిడిఏ పరిధిలో కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ టీచర్స్‌గా గత 13 సంవత్సరాల నుండి పనిచేస్తున్నామని, తమను ప్రభుత్వం క్రమబద్ధీకరించాలని వారు కోరారు. మెగా డీఎస్సీ 2025 నుండి సిఆర్టిగా పనిచేస్తున్న వారి పోస్టులను మినహాయించాలన్నారు. ఈ సందర్భంగా పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ సిఆర్టి ఉపాధ్యా యుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని, ప్రభుత్వానికి కూడా తెలియజేస్తానని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఆర్టి అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కంగాల గోపాల కృష్ణ, అసోసియేషన్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు రమేష్, స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ కుంజా వెంకటేశ్వరరావు, మహిళా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆరోగ్య శిబిరం ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - జీలుగుమిల్లి : ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినం పురస్కరించుకొని స్వస్థనారి స్వశక్తి పరివార్ అభియాన్ ఆరోగ్య శిబిరం బుధవారం పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు జీలుగుమిల్లి పిహెచ్‌సిలో ప్రారంభించారు. నా ఆరోగ్యం, కుటుంబ శ్రేయస్సు కాపాడుకుంటానని అందరితో ఎమ్మెల్యే బాలరాజు ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 17వ తేదీ నుండి అక్టోబర్ రెండవ తేదీ వరకు ఈ కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలిపారు. నియోజక వర్గంలోని ప్రజలు ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవా లని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ డిప్యూటీ డిఎంహెచ్వో జె.సురేష్, వైద్యులు మణికంఠేశ్వర్, పవన్ కుమార్, సిబ్బంది కె. ప్రసాదు, ఎస్.మంగ కూటమి నేతలు పాల్గొన్నారు.

రైతులకు అందుబాటులో సొసైటీ

విశాలాంధ్ర-కొయ్యలగూడెం : రైతులకు అందుబాటులో ఉండేలా సమర్థవంతంగా సొసైటీ చైర్మన్ పనిచేయాలని జనసేన పార్టీ మండల అధ్యక్షులు తోట రవి పేర్కొన్నారు. మండ లంలో సరిపల్లి సొసైటీ అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన యండ్రపాటి కృష్ణమూర్తికి నియామక పత్రాన్ని రవి బుధవారం అందచేసి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ రైతులకు సొసైటీ ద్వారా అందచేసే వ్యవసాయ పనిముట్లు, ఎరువులు సకాలంలో అందించే విధంగా చైర్మన్ పనిచేయాలని సూచించారు. నూతనంగా ప్రమాణస్వీకారం చేసిన సొసైటీ చైర్మన్ కృష్ణమూర్తి మాట్లాడుతూ రైతులకు అందించాల్సిన ఎరువులను, రుణాలను సకాలంలో అందచేయడానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు పాలెపల్లి నరేష్, కనుమూరి సీతారామరాజు, కంకిపాటి బాబురావు, వెంకటస్వామి, సింహాద్రి రాజు కార్యదర్శి అడపా నాగేశ్వరరావు, వంశీ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ఉద్యోగుల ఆందోళన

విశాలాంధ్ర -భీమవరం: తమ న్యాయమైన అపరిష్కృత డిమాండ్లు నెరవేరే వరకు దశలవారీగా పోరాటాలు చేస్తామని విద్యుత్ ఉద్యోగుల జేఏసీ హెచ్చరించింది. రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా బుధవారం విద్యుత్ ఎస్.ఇ కార్యా లయం వద్ద విద్యుత్ ఉద్యోగులు, కార్మికులు పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలని, అపరిమితమైన మెడికల్ పాలసీని అమలు చేయాలని, 2004కు ముందు విధుల్లో చేరిన ఉద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగుల మాదిరి జిపిఎఫ్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. గ్రేడ్-2 లైనుమెన్లను పర్మినెంట్ చేయాలని, బకాయి పడిన కరువు భత్యాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పర్సనల్ 'పే'ని ఎన్‌క్యాష్మెంట్ లీవ్ గా పదవీ విరమణ చేసినప్పుడు టెర్మినల్ లీవులకు కలిపి పేమెంట్ చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. అన్ని విభాగాల్లో ఖాళీలు భర్తీ చేయాలని, పని ప్రమాణాల ప్రకారం అదనపు పోస్టులు మంజూరు చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. ఇంజనీరింగ్ డిగ్రీ కలిగిన జూనియర్ ఇంజనీర్లకు, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజ నీర్లుగా పదోన్నతిలో అవకాశం కల్పించా లని, అర్హులైన ఒ అండ్ ఎం సర్వీసులకు చెందిన ఉద్యోగులను జూనియర్ అసిస్టెంట్, జూనియర్ ఇంజనీర్ ఖాళీల్లో నియమించాలని నాయకులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు, శ్రీ కాంత్, వి.చలపతి రావు, యం.శ్రీనివాసరాజు, కృష్ణమూర్తి, సుబ్రమణ్యం, బాలకృష్ణ, పి.శ్రీనివాసరావు, మోజెస్, యం. సురేష్, కుటుంబరావు, పెద్ద ఎత్తున ఉద్యోగులు పాల్గొన్నారు.

వెల్ఫేర్ బోర్డు పునరుద్ధరించాలి

ఏఐటీయూసీ

విశాలాంధ్ర - ఏలూరు: రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డు పునరుద్దరించాలని, పెండింగ్ క్లైములను వెంటనే చెల్లించాలని ఏఐటీయూసీ నాయకులు ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి) కు వినతి పత్రం అందజేశారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బడేటి రాధాకృష్ణయ్య (చంటి)ను ఏఐటీయూసీ జిల్లా నాయకత్వం కలిసి భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు రెడ్డి శ్రీనివాస్ డాంగే, ఏఐటీయూసీ జిల్లా నాయకులు పి.కిషోర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఏఐటీయూసీ తదితర కార్మిక సంఘాలు పోరాటాల వలన భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం బిల్డింగ్ వెల్ఫేర్ బోర్డును పోరాడి సాధించు కున్నారు. బిల్డింగ్ వెల్ఫేర్ బోర్డు ద్వారా భవన నిర్మాణ కార్మికులకు ప్రమాదాల్లో గాయపడిన, మరణించిన వారికి నష్టపరిహారాలు చెల్లించడం, కార్మికుల పిల్లలకు స్కాలర్‌షిప్‌లు, మహిళలకు ప్రసూతి కాన్పు సహాయాలు తదితర అనేక ప్రయోజనాలు అందేవన్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో బిల్డింగ్ వెల్ఫేర్ ఫండ్ నిధులను పక్కదారి పట్టించారని అన్నారు. దీంతో 50 వేల పైగా భవన నిర్మాణ కార్మికులకు రావలసిన పెండింగ్ క్లైములు పేరుకుపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న సందర్భంగా ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ఎమ్మెల్యేను కోరారు.

దీనిపై ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి) మాట్లాడుతూ ఈ సమస్య ప్రభుత్వం దృష్టిలో ఉన్నదని త్వరలోనే ఇచ్చిన హామీ ప్రకారం ప్రభుత్వం కార్మికుల సమస్యలను పరిష్కరిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు బి.జగన్నాధరావు, సంజీవిని బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షులు చంద్రశేఖర్ (బుజ్జి) తదితరులు పాల్గొన్నారు.

అర్హులకు సంక్షేమ పథకాలు అందించాలి

విశాలాంధ్ర - నరసాపురం : సంక్షేమ పథకాలన్నీ అర్హులైన వారికి తప్పనిసరిగా అందజేయాలని జిల్లా ఎస్సీ సాంఘిక సంక్షేమ, సాధికారిక అధికారి ఎన్. వి. అరుణ కుమారి అన్నారు.

శ్రీ వై ఎన్ కళాశాలలో నరసాపురం, మొగల్తూరు, యలమంచిలి, పాలకొల్లు, పోడూరు మండలాలలో (అర్బన్ ఏరియాలలో కూడా) నిర్వహిస్తున్న కళాశాలల ప్రిన్సిపాల్స్‌తో నిర్వహించిన సదస్సుకు ఆమె అధ్యక్షత వహించి మాట్లాడారు. అర్హులైన వారికి రావలసిన ఫలాలు వారికి అందుతాయని, వారికి రావలసిన ఫీజు బకాయిల కోసమే ప్రభుత్వం ఆలోచన చేస్తుందన్నారు.

ఈ సమావేశంలో నరసాపురం సాంఘిక సంక్షేమ అధికారి కె. బాలు సాధన, శ్రీ వైఎన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చింతపల్లి కనకరావు, బీఈడీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి. శాంతి, కళాశాల కార్యాలయ పర్యవేక్షకుడు తోట ఏడుకొండలు, యలమంచిలి, పాలకొల్లు, పోడూరు కళాశాలల ప్రధానాధికారులు, ఆయా కళాశాలల సిబ్బంది, హాస్టల్ వార్డెన్స్, సచివాలయం సంక్షేమ, సాంఘిక సంక్షేమ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

శాశ్వత డ్రైనేజీ నిర్మాణంతో సమస్యకు స్వస్తి

విశాలాంధ్ర-నూజివీడు : ముంపు సమస్యలు ఎదుర్కొంటున్న నూజివీడులోని ఎన్.టి.ఆర్ కాలనీ, బాపు నగర్, మొఘల్ చెరువు, 10,11వ వార్డుల్లో రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి పర్యటించారు. ముంపు బాధితుల ఇళ్లకు వెళ్లి వారి సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించి ప్రజలతో మాట్లాడిన మంత్రి తక్షణ చర్యలు చేపట్టేలా మున్సిపల్ అధికారులను ఆదేశించారు. శాశ్వత డ్రైనేజీ నిర్మాణం త్వరలో ప్రారంభమవుతుందని, ఇకపై ప్రతి వర్షాకాలంలో ప్రజలు ఇబ్బందులు పడకుండా పటిష్టమైన మౌలిక వసతులు కల్పిస్తామని తెలిపారు. భారీ వర్షాల కారణంగా ఇళ్లలో నీరు చేరి ఇబ్బందులు ఎదుర్కొన్న కుటుంబాలకు మున్సిపల్ సిబ్బంది యుద్ధ ప్రాతిపదికన సహాయం అందించారని చెప్పారు. జేసీబీ సహాయంతో మురుగు కాలువల చెత్తను, వర్షపు నీటిని తొలగించే పనులు వేగవంతం చేశామని తెలిపారు.

అమరావతిలో తెలుగు అధ్యయన కేంద్రం హర్షణీయం

విశాలాంధ్ర -భీమవరం: అమరావతిలో తెలుగు అధ్యయన కేంద్రం నెలకొల్పాలని ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన ప్రతిపాదనలు హర్షణీయమని పలువురు వక్తలు అన్నారు. ఛాంబర్ ఆఫ్ కామర్స్ భవనంలో బుధవారం తెలుగు భాషాభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో జరిగిన సభలో పలువురు మాట్లాడుతూ 1984లో అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్ తెలుగు లలితకళా తోరణం నెలకొల్పి తెలుగు భాషకు ఆంధ్రప్రదేశ్ లో ఊపిరి పోశారని, అప్పటి ప్రతిపాదనలను ఈనాటికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమలులోకి తీసుకురావడం అభినందనీయమన్నారు. తెలుగు అధ్యయన కేంద్రం సంపూర్ణ మద్దతు పలకడం తెలుగు జాతికే గర్వకారణమన్నారు. అనంతరం ఎన్టీఆర్, తెలుగు తల్లి చిత్రపటా లకు పూలమాలలు వేసి జేజేలు పలికారు. కార్యక్రమంలో చెరుకువాడ రంగసాయి, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు పుల ఖండం కోటేశ్వరరావు, కలిగొట్ల గోపాలశర్మ, అరసవల్లి సుబ్రహ్మణ్యం, భట్టిప్రోలు శ్రీనివాసరావు, డిఆర్ నాగేశ్వరరావు, డివిఎస్ చంద్రజీ, ఎస్. సత్యనారాయణరాజు తదితరులు పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాల కల్పన ఆదికర్మ యోగి అభియాన్ లక్ష్యం

విశాలాంధ్ర-టి.నరసాపురం: పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించడమే ఆదికర్మ యోగి అభియాన్ లక్ష్యం అని మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారిణి జి. నగరాజ కుమారి తెలిపారు. టి నరసాపురం పంచాయతీలోని కృష్ణాపురం గ్రామంలో ఆదికర్మ యోగి అభియాన్ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో కృష్ణాపురం గ్రామం ఆది కర్మ యోగి అభియాన్ పథకంలో ఎంపికకావడంతో పూర్తి స్థాయిలో గ్రామాన్ని అభివృద్ధి చేయడానికి అధికారులు ప్రతి ఇంటిని సందర్శించి సమస్యలు తెలుసుకోవడంతో పాటు గ్రామాభివృద్ధికి అవసరమైన సూచనలు, సలహాలు తెలుసుకొని వాటిని సాధించ డానికి తగు చర్యలు నిమిత్తం ఉన్నతాధికారులకు తెలియజేయనున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మోదుగు సునంద, డిఎంటి పొన్నారి, ఇఒపిఆర్డి శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి హరికృష్ణ, ఐసిడిఎస్ సూపర్ వైజర్ లక్ష్మీ, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సొసైటీని అభివృద్ధిపథంలో నడిపించాలి

విశాలాంధ్ర - నరసాపురం :సొసైటీని అభివృద్ధి పథంలో నడిపించాలని మాజీ మంత్రి, కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు అన్నారు. పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురం మండలం

లక్ష్మణేశ్వరం సొసైటీ త్రిసభ్య కమిటీ ప్రమాణస్వీకార మహోత్సవం నిర్వహించారు. చైర్మన్‌గా చాగంటి పార్థసారథి, సభ్యులుగా దొంగ రామలక్ష్మి, గుండుబోయిన వెంకటేశ్వరరావు ప్రమాణ స్వీకారం చేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కొత్తపల్లి సుబ్బారాయుడు మాట్లాడారు. చాగంటి కుటుంబ సభ్యులు సొసైటీ అభివృద్ధి కి చేసిన సేవలు ఎనలేనివన్నారు. అదే బాటలో పార్థసారథి రైతుల సంక్షేమానికి కృషి చేయాలన్నారు. మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు మాట్లాడుతూ చాగంటి సోదరులు సామాజిక సేవా కార్యక్రమాలలో ముందంజలో ఉన్నారన్నారు. డీసీఎం ఎస్ చైర్మన్ చాగంటి మురళీ కృష్ణ మాట్లాడుతూ జిల్లా లో సొసైటీ లను అభివృద్ధి పథంలో నడిపిస్తామన్నారు. అభివృద్ధిలో అందరూ భాగస్వామ్యులు కావాలన్నారు. కార్యక్రమంలో కలవకొలను తాతాజీ, నాగ తులసీరావు, ఆంద్రాజు చల్లారావు, సెక్రటరీ ముదునూరి సత్యనారాయణ రాజు, దాసరి శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

రెడ్డి గణవరం సొసైటీ అధ్యక్షుడిగా సూర్యచంద్రరావు

విశాలాంధ్ర - బుట్టాయిగూడెం : బుట్టాయిగూడెం మండలంలోని రెడ్డి గణవరం సొసైటీ అధ్యక్షుడిగా గన్నిన సూర్య చంద్రరావు బుధవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా

ఆయన మాట్లాడుతూ సొసైటీ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందించి సొసైటీని ప్రగతి పథంలో నడిపిస్తానని తెలియజేశారు. ప్రమాణ స్వీకారానికి ముందు ఆయన అభిమానులు సొసైటీ వద్ద నుండి కనకదుర్గమ్మ గుడి వరకు ర్యాలీ నిర్వహించారు. సొసైటీ సభ్యులుగా కణితి జయ, చెన్ను దుర్గారావు నియమితులయ్యారు. ఈ కార్యక్రమంలో కూటమి శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

24న నిర్బంధ వాహనాలకు బహిరంగ వేలం

విశాలాంధ్ర-ఏలూరు: జిల్లాలో వివిధ ప్రాంతాల్లో రవాణా శాఖ ద్వారా నిర్బంధించిన రవాణా, రవాణేతర వాహనాలకు ఈ నెల 24 వ తేదీన బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు ఉప రవాణా కమిషనరు షేక్ కరీమ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. చాల కాలంగా పన్ను చెల్లించకుండా, ఫిట్నెస్ లేకుండా ఇతర క్రమరాహిత్యాలను కలిగి రహదారులపై తిరుగుతున్న రవాణా, రవాణేతర వాహనాలను విధినిర్వహణలో భాగంగా వాహన తనిఖీ అధికారులు నిర్భందించినట్లు తెలిపారు. ప్రభుత్వానికి చెల్లించాల్సిన అపరాధ రుసుము, వాహనాన్ని నిర్బంధించిన వరకు ఉన్న పన్ను బకాయిలను చెల్లించి వాహనాన్ని తీసుకు వెళ్లాల్సిందిగా వాహన యజమానికి మరియు ఫైనాన్సర్ కు నోటీసు, డిమాండ్ నోటీసులు జారీ చేసినప్పటికీ వారినుంచి ఇప్పటివరకు స్పందన లేదన్నారు. సదరు వాహనాల వేలం ద్వారా వచ్చిన సొమ్మును ప్రభుత్వ ఖజానాకు జమచేయనున్నట్లు డీటీసీ తెలిపారు.

ఈ వేలంలో ఒక మోటార్ కారు, 7 గూడ్స్ క్యారియర్లు, 1 మ్యాక్సీ క్యాబ్, 1 కాంట్రాక్టు క్యారేజీ బస్సు, 3 ఆటో రిక్షాలు, 1 ట్రాక్టర్, ట్రైలర్లురియు 6 మోటార్ సైకిల్స్ ను రోడ్డువర్తి, స్క్రాబ్ క్రింద వేలం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. నూజివీడు ఏ.పి.ఎస్. ఆర్టీసీ డిపో, ఎంవీఐ కార్యాలయంలో ఈనెల 24వతేదీ ఉదయం 10 గంటలకు అదేరోజు మధ్యాహ్నం 3 గంటలకు ఏలూరు జిల్లా ఉప రవాణా కమిషనరు వారి కార్యాలయం చొదిమెళ్ల, ఏపీఎస్ఆర్టీసీ డిపో ఏలూరులో వాహనాలకు బహిరంగ వేలం నిర్వహిస్తామని డీటీసీ తెలిపారు.

చేతి వృత్తులను ఆదరించాలి

జాయింట్ కలెక్టర్
టి.రాహుల్ కుమార్ రెడ్డి

విశాలాంధ్ర -భీమవరం: చేతి వృత్తులకు ఎప్పుడు విలువ ఉంటుందని, ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరంలో శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతి ఉత్సవాలు జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతి మహోత్సవం దైవిక శిల్పి అయిన విశ్వకర్మ పుట్టినరోజును జరుపుకునే ఒక పండుగ అన్నారు. ఈ రోజున ప్రజలు తమ చేతి వృత్తికి సంబంధించిన పరికరాలను పూజించు కుంటారని తెలిపారు. చేతివృత్తులు మన జీవితంలో ఒక భాగం అని మనం వాడే వస్తువులు చేతివృత్తుల నుండి వచ్చినవే అని అన్నారు. చేతి వృత్తి కళాకారులను గౌరవిస్తే వారికి ఆదరణ, ప్రోత్సాహం అందిస్తే భవిష్యత్తు రోజుల్లో చేతి వృత్తి కళాకారులను అంతరించిపోకుండా కాపాడుకోవచ్చని అన్నారు.

ఈ సందర్భంగా స్వర్ణ, వడ్రంగి, కమ్మర, కంచర, శిల్పి, చేతివృత్తులు చేసే వారికి పుష్పగుచ్ఛాలను అందజేసి, శాలువాలతో జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి సన్మానించారు. అనంతరం విశ్వబ్రాహ్మణ చేతివృత్తి సంఘం సభ్యులు జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డిని, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి రామాంజనేయులును సన్మానించి జ్ఞాపికను అందించారు. కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి బి.రామాంజనేయ రాజు, వసతి గృహాల అధికారులు జయంతి, మోహన్ రావు, సూపరిండెంట్ ఝాన్సీ, వి.సత్యనారాయణ, విశ్వబ్రాహ్మణ కార్పెంటెర్స్ జిల్లా అధ్యక్షులు చిట్టి మోజు బోగేశ్వరరావు, కార్యదర్శి చెప్పాడా చంద్రశేఖర్, కడియం మాణిక్యాచార్యులు, మేదూరి వీర వెంకట సత్యనారాయణ, చింతోజు పాండురంగాచార్యులు, కర్రెడ్ల తాతాజీ, సిబ్బంది పాల్గొన్నారు.

ఇళ్ల పట్టాల పంపిణీ సంతోషకరం

విశాలాంధ్ర - మండవల్లి : మండలంలో తరుగు మూలలో 2006 లో కేటాయించిన ఇళ్ల స్థలాల పట్టాలను 19 ఏళ్ల తర్వాత పంపిణీ చేయడం ఎంతో సంతోషంగా ఉందని ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ పేర్కొన్నారు. ఎన్నో ఏళ్ల కలలా ఎదురుచూస్తున్న లబ్ధిదారులకు కైకలూరు శాసనసభ్యులు డాక్టర్ కామినేని శ్రీనివాస్ చొరవతో నాగేంద్ర స్వామి ఆలయం వద్ద బుధవారం ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ 19 సంవత్సరాల నుంచి లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు ఇవ్వకపోవడం సరికాదన్నారు. అర్హులైన లబ్ధిదారులందరికీ త్వరలో ఆ స్థలాల్లో ఇల్లు నిర్మించుకునేలాగా చర్యలు తీసుకుంటా మన్నారు.అనంతరం ప్రధాన మంత్రి మోదీ పుట్టినరోజు పురస్కరించుకొని లింగాలలో సర్పంచ్ బోయిడి దానలక్ష్మిసురేష్ ఏర్పాటుచేసిన కేకును కట్ చేశారు. అనంతరం మొక్కలు నాటారు. లబ్ధిదారులు మాట్లాడుతూ తమ చిరకాల కలని నెరవేర్చిన శాసనసభ్యులు డాక్టర్ కామినేని శ్రీనివాస్, మండవల్లి కూటమి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు చాపరాల దుర్గాప్రసాద్, సజ్జ సురేష్ బాబు,సర్పంచ్ మెండ ఝాన్సీ, గుడివాడ చిట్టిబాబు, యార్లగడ్డ శంకర్, గుడివాడ గణేష్,మారగాని మురళీకృష్ణ, గుడివాడ బాలాజీ,ఎన్. రాజేష్,రెవెన్యూ సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

జయంతి (1వ పేజీ తరువాయి)

కలిగించే విధంగా విశ్వకర్మ యోజన ద్వారా ప్రభుత్వం సాధికారిత కల్పించేందుకు కృషిచేస్తుందన్నారు. విశ్వబ్రాహ్మణ నాయకులు తెలియజేసిన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతానని, సూచనలను తెలుసుకుని అవసరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ వెట్రిసెల్వి తెలియజేసారు. కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు, డిఆర్డిఏ పిడి ఆర్.విజయరాజు, బి.సి. కార్పొరేషన్ ఇడి ఎన్. పుష్పలత, జిల్లా బి.సి. సంక్షేమాధికారి ఆర్.వి. నాగరాణి,సెట్వెల్ సీఈఓ ప్రభాకర్, డిఎంహెచ్ఓ డాక్టర్ పి.జె. అమృతం, ఐసిడిఎస్ పీడీ శారద, డీఈఓ వెంకట లక్ష్మమ్మ,ఎన్టీఆర్ ట్రస్ట్ జిల్లా అధికారి డాక్టర్ రాజీవ్, విశ్వ బ్రాహ్మణ ప్రముఖులు పొట్నూరి శివరాం, ఎలబాక కృష్ణ, కేళ్ల దుర్గాప్రసాద్, కె.వి. బ్రహ్మం, తదితరులు పాల్గొన్నారు.

కొయ్యలగూడెం : కంచి కామాక్షి విశ్వబ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో కొయ్యలగూడెం, బయ్యనగూడెం గ్రామాలలో విశ్వకర్మ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ సకల వేదాల ప్రకారం విశ్వకర్మయే సృష్టికర్త అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు , పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలాలు కలెక్టర్ పరిశీలన

విశాలాంధ్ర -భీమవరం: ఉండిలో పలు ప్రభుత్వ స్థలాలను కలెక్టర్ చదలవాడ నాగరాణి పరిశీలించి అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. బుధవారం కలెక్టర్ ఉండి, ఎన్ ఆర్ పి అగ్రహారంలో ఉన్న ప్రభుత్వ స్థలాలను పరిశీలించారు. ఉండి కూడలి డైవర్షన్ ఛానల్ వద్ద ఇరిగేషన్, పిడబ్ల్యుడి, జడ్పీ స్థలాలను పరిశీలించి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ స్థలాలను సర్వే చేసి సరిహద్దు రాళ్లు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని భీమవరం ఆర్డీవోకు సూచించారు. ఈ స్థలాలలో ఏమైనా ఆక్రమణలు ఉంటే గుర్తించి సంబంధిత యజమానులకు ముందుగా నోటీసు జారీ చేయాలని, అనంతరం ఆక్రమణల తొల గింపునకు చర్యలు తీసుకోవాలని తహసీల్దార్‌ను ఆదేశించారు. ఈ సందర్భంలో భీమవరం ఆర్డీవో కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, తహసీల్దార్ నాగార్జున, రెవిన్యూ అధికారులు, ఇరిగేషన్ అధికారులు ఉన్నారు.

గ్రామీణ మహిళలు ఆరోగ్యంపై దృష్టి సారించాలి

విశాలాంధ్ర -పెరవలి: గ్రామీణ మహిళలు వ్యక్తిగత ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ సారించాలని శాసన మండలి సభ్యులు వంక రవీంద్ర నాథ్ అన్నారు.బుధవారం దేశవ్యాప్తంగా ప్రారంభించిన“ స్వస్థ నారీ, స్వశక్త పరి వార్ అభియాన్” కార్యక్రమాన్ని పెరవలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ప్రారంభించారు. ఈ సందర్భంగా వంక రవీంద్రనాథ్ మాట్లా డుతూ కుటుంబంలో సభ్యులకు ప్రాధాన్యం ఇచ్చి మహిళ తన

ఆరోగ్యాన్ని అశ్రద్ధ చేస్తుందన్నారు. ప్రాథమికంగా ఆరోగ్య సమస్యలపై శ్రద్ధ తీసుకుంటే, ఆమె ఆరోగ్యం బాగుంటుందన్నారు.ముఖ్యంగా ఈ ప్రాంతంలో మహిళలు రక్త హీనతతో బాధపడుతున్నరని,విటమిన్ లోపం వల్ల కూడా అనేక సమస్యలు వస్తున్నాయన్నారు. మండల అధ్యక్షులు కచ్చర్ల ప్రసాద్, పీ.హెచ్.సి. ఇంచార్జ్ డాక్టర్ రాజనాల ప్రసాద్,గైనకాలజిస్ట్ ఉత్తర శిరీష, డాక్టర్ తేజశ్రీ పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కాచర్ల ప్రసాద్, సలాది కృష్ణమూర్తి , బేడు రామాంజనేయులు ,సలాది శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

ఆదిత్య డిగ్రీ కళాశాలలో మెగా రక్తదాన శిబిరం

విశాలాంధ్ర-ఏలూరు: ఏలూరు ఆదిత్య డిగ్రీ కళాశాలలో స్వస్థనారీ- సశక్తు పరివార్ అభియాన్ లో భాగంగా బుధవారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఏలూరు వారితో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా

ప్రజా పరిషత్ సిఇఓ ఎం. శ్రీహరి ప్రారంభించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం చేయడం వలన ఆరోగ్యరీత్యా ఇబ్బంది పడతామనే ఆలోచనను పూర్తిగా తుడిచి వేయాలన్నారు. రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్. ఎం.బి.ఎస్.వి.,ప్రసాద్ మాట్లాడుతూ ఒకరి రక్తదానం ముగ్గురి ప్రాణాలను కాపాడుతుందని, తలసేమియా వ్యాధిగ్రస్తులకు మీరిచ్చిన రక్తంతో వారి జీవితకాలం పెరుగుతుందని చెప్పారు.

వృద్ధ మహిళకు మానవత ఆర్థిక సహాయం

విశాలాంధ్ర- ఉంగుటూరు : ఉంగుటూరు మండలం కైకరం గ్రామం 12వ వార్డుకు చెందిన వానే కాంతమ్మ నిరుపేద వృద్ధ మహిళ పూరి గుడిసె ప్రమాదకర పరిస్థితిలో ఉందని దాతలు సహకారం అందించాలని ఇటీవల విశాలాంధ్రలో వచ్చిన వార్తకు మానవతా స్పందించింది. బుధవారం మానవతా సంస్థ ఆధ్వర్యంలో కాంతమ్మకు రూ. 15000 అందజేశారు. ఈ కార్యక్రమంలో మానవతా అధ్యక్షులు కోనే వీర వెంకట సత్యనారాయణ, రీజియన్ చైర్మన్ పుప్పాల గోపి , కొండ్రెడ్డి సర్వేశ్వరరావు, తాతారావు, యర్రమిల్లిపాడు సర్పంచ్ తమ్మిన శ్రీనివాసరావు, పాతూరి వంశీ, వార్డు సభ్యులు సత్త వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో మెరుగైన ఆరోగ్యం

విశాలాంధ్ర – గోపాలపురం : ప్రకృతి వ్యవసాయాన్ని తమ పంటలలో ఉపయోగించి ఆరోగ్యానికి పరిరక్షించుకోవాలని మండల మానవత చైర్మన్ జొన్నలగడ్డ రాంబాబు కోరారు. బుధవారం మండలంలోని వాదలకుంట గ్రామంలో ప్రకృతి వ్యవసాయంలో భాగంగా ఆ యొక్క శాఖ ద్వారా మానవతా సభ్యుల ఆర్థిక సహకారంతో సుమారు 150 మందికి కూరగాయల విత్తనాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం డిపార్ట్మెంట్ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కిచెన్ గార్డెన్‌లో భాగంగా ప్రతి కుటుంబం ఆకుకూరలు, కాయగూరలు ఇంటి పెరటిలో పెంచుకుని ఇంటి లో ఆరోగ్యం కాపాడుకోవాలని, రసాయన ఎరువులు వాడకుండా ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ద్వారా పండించుకుని తినాలి అన్నారు. ఈ కార్యక్రమానికి మానవతా సేవా సంస్థ రూ. 4000 తో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ద్వారా 150 కుటుంబాలకు విత్తనాల పాకెట్స్ తయారు చేసి మానవత సంస్థ సభ్యులు జే. రాంబాబు, జుజ్జవరపు ప్రసాద్. ప్రసాద్ చేత ఇప్పించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మానవత సంస్థ గోపాలపురం శాఖ చైర్మన్ జొన్నగడ్డ రాంబాబు, మానవతా సభ్యులు గడా జోగేంద్ర ప్రసాద్, డివిజన్ మాస్టర్ ట్రైనర్ శ్రీనివాస్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది అరుణ, శేషగిరి, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా మోదీ జన్మదినోత్సవం

విశాలాంధ్ర-కోరుకొండ : కోరుకొండ ప్రభుత్వ వైద్యశాలలో బీజేపీ మండల అధ్యక్షులు అడపా సుధీర్ కుమార్ ఆధ్వర్యంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు నిర్వహించారు. మొట్టమొదటిగా స్వచ్ఛభారత్ కార్యక్రమం భాగంలో హాస్పిటల్ ప్రాంగణంలో శుభ్రం చేయడం అనంతరం హాస్పిటల్ విచ్చేసిన రోగులకు పండ్లు రొట్టు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు అనంతరం వారు మాట్లాడుతూ భారతదేశాన్ని శక్తివంతమైన దేశంగా, విశ్వ గురువుగా నిలిపిన ఘనత నరేంద్ర మోదీకే దక్కిందని, భారతీయ మహిళలకు అన్యాయం జరిగితే భారత ప్రభుత్వం ఏ విధంగా స్పందిస్తుందో ఆపరేషన్ సింధూర్, ఆపరేషన్ మహదేవ్ ద్వారా మతోన్మాద ఉగ్రవాదముష్కరులకు, మతోన్మాద ఉగ్రవాదాన్నిప్రోత్సహించే పాకిస్తాన్ లాంటి దాయాది దేశాలకు తెలిసి వచ్చేలా చేసి ప్రపంచంలోనే భారత దేశం అత్యంత శక్తివంతమైన దేశమని నిరూపించిన ఘనత నరేంద్ర మోదీకి దక్కిందన్నారు. మహిళల ఆరోగ్య పరిరక్షణ కోసం స్వస్థ నారి సశక్తి పరివార్ అభియాన్ పథకం ద్వారా మహిళలందరికీ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి తగిన చికిత్సలు అందించే విధముగా ప్రతి మండల కేంద్రంలోనూ ఈ కార్యక్రమాలు ఏర్పాటు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో పచారి నరసింహ మూర్తి, తగరంపూడి గణపతి, చింతల దేవి కన్నారావు తదితరు బిజెపి నాయ కులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మంత్రి దుర్గేష్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు

విశాలాంధ్ర-కొవ్వూరు : రాష్ట్ర పర్యటక శాఖ, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్కు కొవ్వూరు మాజీ ఎమ్మెల్యే, జనసేన మాజీ ఇంచార్జ్ టివి రామారావు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దుర్గేష్ మరిన్ని పదవులు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. దీని వెంట జనసేన నాయకుడు అచ్యుతరాయుడు, మండల జనసేన యువజన అధ్యక్షులు బాలకృష్ణ కాపవరంఎంపీటీసీ ఏరుబండ సురేష్, పూసల నాగేశ్వరావు పాల్గొన్నారు

మహిళల ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే

విశాలాంధ్ర- కొవ్వూరు : మెరుగైన ఆరోగ్య సంరక్షణ సేవల ద్వారా మహిళలు పిల్లల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా స్వస్థ నారీ సశక్తి పరివార్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని శాసనసభ్యులు ముప్పిడివెంకటేశ్వరరావు అన్నారు "స్వస్థ నారీ-సశక్తి పరివార్' కార్యక్రమంలో భాగంగా కొవ్వూరు టోల్ గేట్ దగ్గర ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ కె ప్రణీత ఆధ్వర్యంలో బుధవారం మెడికల్ క్యాంపు నిర్వహించబడింది. ఈ క్యాంపు డిప్యూటీ డిఎంహెచ్ఓ జె సంధ్య పర్యవేక్షణలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొవ్వూరు శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు మున్సిపల్ చైర్ పర్సన్ భావన రత్నకుమారి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సూరపనేని చిన్ని హాజరయ్యారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ ప్రతి ఇంటిలో ఉన్న మహిళలు ఆరోగ్యంగా ఉంటే ఇంటిలో ఉన్న వారందరూ ఆరోగ్యంగా ఉంటారని ఈ క్యాంపు ద్వారా గర్భిణులకు ఉచిత టెస్టులు మందులు అందజేస్తారని, గర్భిణులకు ప్రత్యేక పోషణ ఆహారం అందజేస్తున్నామని కూటమి ప్రభుత్వం ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. ఐసిడిసి సిడిపిఓ కే నాగలక్ష్మి ఆధ్వర్యంలో గర్భిణులకు పోషకాహార కిట్లను శాసనసభ్యులు అందజేశారు. ఈ సందర్భంగా 15 మంది గర్భిణులకు ప్రత్యేక వైద్య సేవలు, 55 మంది చిన్న వ్యాధులతో బాధపడుతున్న రోగులకు చికిత్సలు అందించబడ్డాయి. మొత్తం 120 మందికి వైద్య సేవలు అందించబడినట్లు వైద్యాధికారిణి తెలిపారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు పట్టణ టీడీపీ అధ్యక్షులు దాయన రామకృష్ణ, 16వ వార్డ్ కౌన్సిలర్ కందెల రామారావు ఏఎంసీ డైరెక్టర్ జొన్న బాలకృష్ణ 14వ వార్డు బ్రిడ్జిపేట టిడిపి ఇన్చార్జ్ వి ప్రతాప్ డాక్టర్స్ ఎస్ ధర్మరాజు, థెరిసా పాల్ స్పెషలిస్ట్ డాక్టర్స్ కూటమి నాయకులు వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

వైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-దేవరపల్లి: మహిళలు ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని దేవరపల్లి ఎంపీపీ కేవీకే దుర్గారావు పేర్కొన్నారు. దేవరపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వస్థనారి- స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ దుర్గారావు మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యాన్ని పరిరక్షించుకుంటే ఆ కుటుంబం ఆరోగ్యంతో ఉంటుందన్నారు. ఈ సందర్భంగా దేవరపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి వార్డును సందర్శించి డాక్టర్లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. చికిత్స పొందుతున్న రోగుల వద్దకు వెళ్లి యోగా క్షేమాన్ని అడిగారు అనంతరం చికిత్స మందులు సక్రమంగా అందుతున్నాయా లేదా అని ఎంపీపీ దుర్గారావు రోగులను అడిగారు. అనంతరం అంగన్వాడీ ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించి అంగన్వాడీ టీచర్లను అంగన్వాడి సెంటర్లకు ఎంతమంది పిల్లలు వస్తున్నారని, పౌష్టికాహారం ఇస్తున్నారా లేదా అడిగి తెలుసుకున్నారు మీ సమస్యలు ఉంటే ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించడానికి కృషి చేస్తానని ఎంపీపీ దుర్గారావ్ పేర్కొన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ సంజీవ్ కుమార్ మాట్లాడుతూ ఈనె 17నుంచి అక్టోబర్ 2 వరకు వైద్య శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 18 గురువారం యాదవోలు గౌరీపట్నం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి మహిళలకు రోగులకు అందుబాటులో ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కంటి వైద్య నిపుణులు ప్రియాంకల గైనకాలజిస్ట్ డాక్టర్ లలిత, డాక్టర్ ఎస్తేరురాణి, సిహెచ్ఓ సత్యవతి పి హెచ్ ఎన్ విజయలక్ష్మి హెచ్ వి విజయ్ కుమారి ఫార్మా సిస్ట్ పిన్నమనే పాపారావు హెచ్ ఎస్ ప్రసాద్ వైద్య సిబ్బంది అంగన్వాడీ సిబ్బంది ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు

ఉపాధ్యాయుల బకాయిలు తక్షణమే చెల్లించాలి

విశాలాంధ్ర - కడియం : ఉద్యోగ, ఉపాధ్యాయులకు ప్రభుత్వం దాదాపు రూ.20 వేల కోట్ల రూపాయలు చెల్లించాలని, వాటిని ప్రభుత్వం తక్షణమే చెల్లించాలని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శులు ఎన్ అరుణ కుమారి, జ్యోతి బస్సు, టి చక్రవర్తి ఉద్ఘాటించారు. గోకవరం నుంచి యుటిఎఫ్ చేపట్టిన రణభేరి జాతా కార్యక్రమం బుధవారం కడియం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చేరుకుంది. జాతలో పాల్గొన్న ఉభయగోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బొర్రా గోపి మూర్తి మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకొచ్చి 15 నెలలకు వస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలపై కనీసం స్పందించటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈనెల 15న మొదలైన రణభేరి జాత 19 తో ముగుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పి జయకర్, ఏ షరీఫ్, కోశాధికారి ఐవిఎస్ఆర్ ప్రసాద్, ఉపాధ్యక్షులు విజయ్ గౌరి, కార్యదర్శులు కే రమేష్, చిలుకూరి శ్రీనివాసరావు, ఈ శ్రీమణి, శ్రీనివాస మూర్తి మనోజ్, నర్సారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రూపస్ రావు, ఎస్ అనిత, ఎం శ్రీనివాస్, ప్రకాష్ పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణంలో సమన్యాయం చేయాలి

విశాలాంధ్ర - సీతానగరం: సీతానగరం, రాజమహేంద్రవరం ప్రధాన రహదారి నిర్మాణంలో సమన్యాయం జరగడం లేదు అని కందుల హరి శ్రీనివాస్ ఆరోపించారు. బుధవారం రఘుదేవపురం గ్రామంలో తన స్వగృహం నందు హరి శ్రీనివాస్ విలేకరులతో మాట్లాడుతూ మండల ప్రజల దశాబ్దాల కల అయినా ప్రధాన రహదారి నిర్మాణంలో రఘుదేవపురం గ్రామం వచ్చే సరికి కొలతలను తగ్గించి ఒక్కొక్కరికీ ఒకో న్యాయం అనే విధంగా నిర్మాణం చేస్తున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు సవంత్సరాలు క్రితం ప్రధాన రహదారికి ఒక ప్రక్క ఉన్న ఇల్లు, హిందూ దేవాలయాలు 33 అడుగులు కొలతలతో నిర్దాక్షిణీయంగా తొలగించారన్నారు. కానీ రోడ్డుకి మరో పక్క ఉన్న ఇల్లు, దర్గాలను మాత్రం కోర్టులో ఉన్నాయి అంటూ తొలగించడం లేదన్నారు. దీనిపై ఆర్ అండ్ బి అధికారులను అడుగుతుంటే కనీసం సమాధానం చెప్పడం లేదని మా పైకి పోలీసులను పంపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రఘుదేవపురం హర్ష వర్ధన్ పాఠశాల వరకూ ఏ విధంగా రోడ్డు నిర్మాణం జరిగిందో ఇక్కడా అలగే జరిగే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. రోడ్డు నిర్మాణంలో ఇరువైపుల ఉన్న వారికి సమన్యాయం చేయాలని కోరారు.

పురంధరేశ్వరిని కలిసిన కలెక్టర్

విశాలాంధ్ర - తూర్పుగోదావరి : తూర్పు గోదావరి జిల్లా కొత్తగా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన శ్రీమతి కీర్తి చేకూరి బుధవారం ఉదయం స్థానిక నగరపాలక సంస్థ కార్యాలయంలో పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి దగ్గుబాటి పురంధరేశ్వరి వారిని మర్యాద పూర్వకంగా కలిసి, పూలబొకే అందజేశారు. ఈ సందర్భంగా తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరికి ఎంపీ అభినందనలు తెలుపుతూ జిల్లా అభివృద్ధిలో తమదైన ముద్ర వేయాలని సూచించారు. 2027లో రానున్న మహాగోదావరి పుష్కరాలు నేపథ్యంలో రాజమహేంద్రవరం నగర పరిధిలో, జిల్లాలో సమగ్ర అభివృద్ధి చేయాలని, ఆదిశగా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

దేశ ప్రతిష్ట పెంచిన నాయకుడు మోదీ

విశాలాంధ్ర - సీతానగరం: భారతదేశ ప్రతిష్టను దేశ దేశాలలో సగౌరవంగా పెంచిన అధినాయకుడు మన ప్రియతమ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అని బీజేపీ రాజానగరం నియోజకవర్గ కన్వీనర్ నీరుకొండ వీరన్న చౌదరి అన్నారు. బుధవారం పీఎం మోదీ జన్మదినం పురస్కరించుకొని వీరన్న చౌదరి ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. బస్ స్టాండ్ సెంటర్లో కేక్ కటింగ్ చేశారు. అనంతరం సీతానగరం ప్రాదమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ చైతన్య ఆధ్వర్యంలో జరిగిన స్వస్తి నారి కార్యక్రమానికి హాజరయ్యారు. దీనిలో భాగంగా ప్రజలకు పండ్లు, అరటిపళ్లు పంచారు. ఈ కార్యక్రమంలో అడపా శ్రీనివాసరావు, పెందుర్తి అచ్చియ్య, మండల అధ్యక్షురాలు రాపాక వెంకటలక్ష్మి, ఏ ఎమ్ సి డైరెక్టర్ మద్దాల అర్చన కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర - కొత్తపేట : స్వస్థ్ నారీ -సశక్త్ పరివార్ అభియాన్ మహిళలకు ప్రత్యేకంగా ప్రభుత్వ వైద్య ఆరోగ్యశాఖ శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగిందని దానిని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని మోడే కుర్రు సర్పంచ్ కుడుపూడి రామలక్ష్మి తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా దేశవ్యాప్తంగా ఏర్పాటు చేసిన వైద్యశిబి రాళ్లలో భాగంగా మోడేకుర్రు గ్రామంలో ఆరోగ్య శిబిరాని గ్రామ సర్పంచ్ కుడిపూడి రామలక్ష్మి వెంకటేశ్వరరావు, రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇటువంటి వైద్య శిబిరాలు పేదవారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని గ్రామంలోని మహిళలు అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు బొక్కా వెంకట కుమార్, ఎలమంచిలి వెంకటేశ్వరరావు, గోలకోటి నరసింహ మూర్తి, కోటిపల్లి నరసింహం, కార్యకర్తలు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు ఎమ్మెల్యే అభినందనలు

విశాలాంధ్ర - తూర్పుగోదావరి : బుధవారం ఉదయం స్థానిక కలెక్టర్ ఛాంబర్ లో జిల్లాలో కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన కలెక్టర్ కీర్తి చేకూరిను కలిసి అనపర్తి శాసన సభ్యులు నల్లమిల్లి రామకృష్ణ రెడ్డి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నియోజక వర్గానికి చెందిన పలు అంశాలను చర్చించడం జరిగింది.

ప్రజాప్రతినిధుల వాకౌట్

విశాలాంధ్ర – సీతానగరం: గౌరవం లేదు గౌరవ వేతనం లేదు అంటూ సర్వసభ్య సమావేశం నుంచి వాకౌట్ చేసిన ప్రజా ప్రతినిధులు. మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో బుధవారం అదనపు ఎంపిడిఓ కె వివిఎస్ఎస్ మూర్తి ఆధ్వర్యంలో ఎంపీపీ గుర్రాల జ్యోత్స్న అధ్యక్షతన సర్వసభ్య సమావేశం ప్రారంభించిన వెంటనే వాకౌట్ చేసిన ప్రజా ప్రతినిధులు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరుగాల్సిన సర్వసభ్య సమావేశంకు 12 మంది సభ్యులు, ఎంపీపీ హాజరయ్యారు. ఎంపీపీ గుర్రాల జ్యోత్స్న మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు అయినా మండల ఎంపీటీసీ సభ్యులకు తమ తమ గ్రామాల్లో ఉద్యోగులు నుంచి ఎటువంటి గౌరవం ఇవ్వడం లేదు. కనీస అభివృద్ధి పనులపై ఎటువంటి సమాచారం ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంపీటీలకు 28 నెలలుగా గౌరవ వేతనం ప్రభుత్వం చెల్లించడం లేదు అని అసహనం వ్యక్తం చేశారు. ఈ కారణాల వల్ల మా సమస్యలు ప్రభుత్వం దృష్టికి తెలిసే విధంగా మా సభ్యుల నిర్ణయం మేరకు సమావేశాని వాకౌట్ చేస్తున్నామని అన్నారు. ఇది ఇలగ ఉండగా ఈ సమావేశానికి హాజరుకావాల్సిన అధికారులు కొన్ని శాఖల అధికారులు హాజరు కాలేదు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ చలమల వెకటలక్ష్మి, వైస్ ఎంపీపీ సురేష్ రాజు, మదన్ మోహన్, సలహాదారుడు చలమల సుజీరాజు, సర్పంచ్ కొండ్రపు ముత్యాలు, ఏఓ సుబ్రమణ్యం, సీనియర్ అసిస్టెంట్ గోపాల్, సర్పంచ్లు, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో ఆరోగ్యం

విశాలాంధ్ర – గోపాలపురం: సమతుల్యమైన సంపూర్ణ పౌష్టికాహారం ద్వారానే మహిళలు శక్తివంతులుగా ఎదగ గలరని ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ పడమట శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం స్థానిక పెద్దగూడెంలోని వెల్నెస్ సెంటర్ వద్ద స్వస్థ నారి స శక్తి పరివార్ అభియాన్ "ఆరోగ్యకరమైన మహిళలు బలమైన కుటుంబాలు" శిబిరాన్ని వైద్యులు డాక్టర్ కె.నవీన్ పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నవీన్ ఎంపి హెచ్ఈఓ షేక్ మహమ్మద్ భాష, ఎం పి హెచ్ ఎస్ సి హెచ్ పద్మ ఎమ్ ఎల్ హెచ్పీలు నవీన్ కుమార్ సుధాకర్ త్రిమూర్తులు గంగాభవాని ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

రామచంద్రరావు బాధ్యతల స్వీకరణ

విశాలాంధ్ర – తూర్పుగోదావరి: ఏలూరు జిల్లా పౌర సంబంధాల అధికారిగా పనిచేస్తున్న ఆర్.వి.ఎస్. రామచంద్రరావు పదోన్నతి పొంది, బుధవారం రాజమహేంద్రవరం రాష్ట్ర సమాచార కేంద్రం సహాయ సంచాలకులుగా బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు పూర్తి అదనపు బాధ్యతలు నిర్వహించిన ఎం.లక్ష్మణ చార్యులు నుండి ఆయన బాధ్యతలు స్వీకరించారు. జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి కె.లక్ష్మీ నారాయణ అభినందనలు తెలుపుతూ, సమన్వయంతో కలిసి పని చేద్దామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది వర్మ, ఆనంద్, పలువురు పాత్రికేయ మిత్రులు, కుటుంబ సభ్యులు తదితరులు కలసి శుభాకాంక్షలు తెలిపారు.

అభివృద్ధి-సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే

విశాలాంధ్ర – గోపాలపురం: అభివృద్ధి సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి పని చేస్తుందని మద్దిపాటి వెంకటరాజు తెలిపారు. మంగళవారం రాత్రి మండలంలోని గుడ్డి గూడెం గ్రామంలో స్థానిక నాయకులు కార్యకర్తలు ఆర్థిక సహకారంతో ఏర్పాటుచేసిన స్వర్గీయ నందమూరి తారక రామారావు కాంస్య విగ్రహాన్ని ఆయన ప్రారంభించారు. రూ 46.5 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయాన్ని, 26.5 లక్షలతో నిర్మించిన వెల్నెస్ సెంటర్ను ఆయన ప్రారంభించారు.71 లక్షలతో దళితవాడల సిసి రోడ్లకు శంకుస్థాపన చేశారు, రూ 25 లక్షలతో నిర్మించిన సిసి రోడ్డును ప్రారంభించారు. రూ 30 లక్షలతో గుడ్డు గూడ లోని మూడు ప్రాంతాలలో మంచినీటి ట్యాంకులను దాతల సహకారంతో నిర్మించిన ట్యాంకులను ప్రారంభించారు. తొక్కిరెడ్డిగూడెంలో 30 లక్షలతో నిర్మించిన సిసి రోడ్డును ప్రారంభించి22 మంది లబ్దిదారులకు ఇండ్ల పట్టాలు పంపిణీ చేశారు. అనంతరం గుడ్డిగూడెంలో ఏర్పాటైన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలుగువాడికి కీర్తి ప్రతిష్టలను ప్రపంచ వ్యాప్తంగా గుర్తించేటట్లు చేసిన దివంగత ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీ రామారావు ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడు అన్నారు. ముందుగా స్థానిక గోపాలపురంలోని పీహెచ్సి నందు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని సామాజిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధికి, విప్లవాత్మకమైన మార్పుకు డైరెక్టర్లు కృషి చేయాలని ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు సూచించారు. మంగళవారం సామాజిక కేంద్రంలో అభివృద్ధి కమిటీ డైరెక్టర్లుచే ప్రమాణస్వీకారం. (తెలుగుదేశం)పడమటి శ్రీనివాస్,(జనసేన పార్టీ) పోసిన శ్రీనివాస్(గణపతి) పెనుగొండ శ్రీనివాస్ ప్రమాణం చేయించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ హాస్పటల్ వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. గోపాలపురం సొసైటీ చైర్మన్ వడ్లమూడి రమేష్ బాబు మరియు డైరెక్టర్లను పూలదండలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో హాస్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ ఎస్ కే మీరా, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ ఉదయభాస్కర్, సర్పంచ్ విక్టర్ బాబు, తెదేపా మండల పార్టీ అధ్యక్షుడు కొర్లపాటి రాము, మాజీ అధ్యక్షుడు రంగల సత్యనారాయణ, జనసేన పార్టీ గోపాలపురం నియోజకవర్గం ఇంచార్జ్ దొడ్డి గర్ల, సువర్ణ రాజు, నందమూరి సత్యనారాయణ, డాక్టర్ చైతన్య, రామకృష్ణంరాజు, గంగ్రుతు శ్రీనివాసరావు, గుడ్డుగూడెం గ్రామ సర్పంచ్ మడిచర్ల ప్రసాద్, టీడీపీ, జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా మంత్రి దుర్గేష్ జన్మదినోత్సవం

విశాలాంధ్ర – నిడదవోలు: రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ జన్మదిన వేడుకను పట్టణంలోని లయన్స్ క్లబ్ ఆడిటోరియంలో బుధవారం ఘనంగా నిర్వహిం చారు. వేలాదిగా తరలివచ్చిన కూటమి శ్రేణులు, జనసైనికులు, అభిమానులు మంత్రి దుర్గేష్ ను గజమాలతో సత్కరించి విజ్జేశ్వరం నుండి ఊరేగింపుగా భారీ ర్యాలీ గా ఆడిటోరియంకు వచ్చారు. సర్వమత ప్రార్థనలతో ఆయనకు దీవెనలు ఆయా మత పెద్దలు అందించారు. అనంతరం ఆయనకు వేలాదిక తరలివచ్చిన జనసేన శ్రేణులు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమానికి తాడేపల్లి గూడేం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్, ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజులు హాజరై శుభాకాంక్షలు తెలిపారు. వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరంలో జనసేన కార్యకర్తలు పాల్గొని రక్తదానాన్ని చేశారు. అనంతరం అభిమానులు జనసేన పార్టీ గుర్తుతో ఏర్పాటు చేసిన భారీ కేక్ను కట్ చేసిన మంత్రి దుర్గేష్ వేడుకలపై సంతోషం వ్యక్తం చేశారు. పుట్టినరోజు వేడుకలకు వచ్చిన వారికి అన్నదానం ఏర్పాటు చేశారు. మంత్రి కందుల దుర్గేష్ నిడదవోలులో చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. సభ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు, జై కందుల పేరుతో మార్మోగిన పాటలు ప్రతి ఒక్కరినీ ఆకర్షించాయి.ఈ సందర్భంగా తనకు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ మంత్రి దుర్గేష్ పేరుపేరున ధన్యవాదాలు తెలిపారు.

ఘనంగా విశ్వకర్మ జయంతి

విశాలాంధ్ర – తూర్పుగోదావరి: రాష్ట్ర స్థాయిలో జరుగుతున్న విశ్వకర్మ జయంతి వేడుకలలో భాగంగా తూర్పుగోదావరి జిల్లా కలెక్టరేట్లో బుధవారం ఉదయం బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దైవిక వాస్తు శిల్పి విశ్వకర్మ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణ రెడ్డి తదితరులు విశ్వకర్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలను అనుసరించి రాష్ట్ర వేడుకగా విశ్వకర్మ జయంతి వేడుకలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణ రెడ్డి మాట్లాడుతూ, సనాతన హిందూ ధర్మంలో దివ్య వడ్రంగిగా విశ్వకర్మ అత్యున్నత స్థానాన్ని సంపాదించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి టి సీతారామ మూర్తి, జిల్లా బిసి సంక్షేమ అధికారి బి శశాంక, కే ఆర్ సీసీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కే భాస్కర్ రెడ్డి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి కె ఎన్ జ్యోతి, హౌసింగ్ పిడి నాతి బుజ్జి, .విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ కర్రి అప్పల స్వామి, ఏ బి సి డబ్ల్యు పోలు ముత్యాల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

పరమేశు బయోటెక్కు ఎక్సలెన్సీ అవార్డు పురస్కారం



విశాలాంధ్ర-దేవరపల్లి: ఫుడ్ ప్రాసెసింగ్లో సంవత్సరపు ఉత్తమ కంపెనీగా ఏపీ చాంబర్ బిజినెస్ ఎక్సలెన్సీ అవార్డును 2025 పురస్కారం దేవరపల్లి పరమేశు బయోటెక్ మొక్కజొన్న ఫ్యాక్టరీకి దక్కింది దేవరపల్లి మొక్కజొన్న ఆధారిత స్పెషాలిటీ ఉత్పత్తులు దిగ్గజం పరమేశు బయోటెక్ మొక్కజొన్న ఫ్యాక్టరీ ప్రతిష్టాత్మకమైన ఏపీ చాంబర్ ఆఫ్ బిజినెస్ 2025 ఎక్సలెన్సీ అవార్డు బెస్ట్ కంపెనీ ఆఫ్ ది ఇయర్ ఇన్ ఫుడ్ ప్రాసెసింగ్ పురస్కారాన్ని దక్కించుకున్నారు. విశిష్ట వృద్ధి సాధిస్తూ నవ కల్పనాలతో గ్రామీణ అభివృద్ధిలో కీలక సేవలు అందిస్తున్నందుకు గాను కంపెనీకి ప్రకటించిన పురస్కారాన్ని దేవరపల్లి పరమేశు బయోటెక్ మొక్కజొన్న ఫ్యాక్టరీ ఎండి ఏ ఆనంద స్వరూప్ అందుకున్నారు. వ్యవసాయంలో పరివర్తన తెచ్చి సమ్మిళిత వృద్ధికి దోహదపడాలని విజన్తో నెలకొల్పిన పరమేశు బయోటెక్ గత దశాబ్ద కాలంలో గణనీయంగా వృద్ధి చెంది 2015 సంవత్సరంలో 160 టిపిడి సామర్థ్యం10 కోట్లు టర్నోవర్ నుండి 2025 నాటికి 900 టిపిడి సామర్థ్యంతో770 కోట్లు టర్నోవర్కు ఎదిగింది. కంపెనీ ప్రత్యక్షంగా 400 మంది సిబ్బంది పరోక్షంగా 500 మంది వర్కర్లకు ఉపాధి కల్పిస్తుంది. 1 లక్ష పైగా రైతు కుటుంబాలకు జీవనోపాధిని పరమేశు బయోటెక్ పరిశ్రమ కల్పిస్తుంది. స్మార్ట్ ఆంధ్ర ఫౌండేషన్ యొక్క పి4 మోడల్ కింద విద్య ఆరోగ్య సంరక్షణ మహిళా సాధికారతపై గణనీయంగా ఇన్వెస్ట్ చేసి ప్రస్తుతం1200 టీపీడీ ప్లాంట్లను ఏర్పాటు చేసి రెట్టింపు స్థాయిలో ఉద్యోగ కల్పనాలతో పాటు గ్రామీణ అభివృద్ధిని వేగవంతం చేయటంపై పరిశ్రమ దృష్టి పెట్టింది. ఈ సందర్భంగా పరమేశు బయోటెక్ పరిశ్రమ ఎండి ఆనంద స్వరూపు మాట్లాడుతూ తమ పరిశ్రమకు అవార్డు రావడం సంతోషకరంగా ఉందన్నారు.

ఘనంగా నరేంద్ర మోదీ పుట్టినరోజు

విశాలాంధ్ర – అమలాపురం: భారతప్రధాని నరేంద్రమోదీ పుట్టినరోజు సందర్భంగా స్థానిక గడియారస్తంభం సెంటర్లో మెగా మెడికల్ కేంప్ ఉచిత కంటి వైద్య పరీక్షలు డాక్టర్ రాసిన చిటిలపై ఉచిత కళ్లజోళ్లు ఇవ్వబడును. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా అమలాపురం పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ మాధుర్, స్థానిక ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, తెలుగుదేశం రాష్ట్ర కార్యదర్శి మెట్ల రమణబాబు, అమలాపురం అర్బన్ డెవలప్మెంట్ చైర్మెన్ అల్లాడ సొంబాబు, కోనసీమ జిల్లా అధ్యక్షులు అడబాల సత్యనారాయణ, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లా పవన్ కుమార్, పి గన్నవరం మాజీ ఎమ్మెల్యే అయ్యాజీ వేమ, అమలాపురం మున్సిపల్ మాజీ చైర్మెన్ యాళ్ళ నాగసతీష్, నల్లా శ్రీధర్, తాతాజీ పాల్గొన్నారు.

విశ్వకర్మ జయంతి

విశాలాంధ్ర – ఏలేశ్వరం: పట్టణంలోవిశ్వకర్మ భగవాన్ జయంతి వేడుకలను మార్కెట్లో ఉన్న వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆలయంలో ఆయన జయంతి వేడుకలను బుధవారం ఏలేశ్వరం పట్టణ, మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల అయో శిల్పకారులు, దారు శిల్పకారులు, తృష్ట శిల్పకారులు, శిల్పికారులు, స్వర్ణ శిల్పి కారులు అందరూ కలిసి ఘనంగా నిర్వహించారు. అనంతరం విశ్వకర్మ భగవాన్ స్వామి రథాన్ని పురవీధుల గుండా ఊరేగింపుగా బయలుదేరి తహసిల్దార్ కార్యాలయం వద్ద ఉన్న శ్రీ కామాక్షి కార్పెంటర్ అసోసియేషన్ యూనియన్ కార్యాలయం వద్ద ఊరేగింపు ముగించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులు, శ్రీ విశ్వకర్మ భగవాన్ భక్తులు పాల్గొన్నారు.

తల్లి ఆరోగ్యవంతురాలై ఉండాలి : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-తాళ్లపూడి: ఇంట్లో తల్లి ఆరోగ్యవంతురాలై ఉంటే, ఆ కుటుంభం, సమాజం అంతా ఆరోగ్యవంతమైనదిగా మారుతుందన్న సంకల్పంతో, కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన స్వస్త్ నారి- సశక్త్ పరివార్ అభియాన్ అనే కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టామని, వారం రోజుల పాటు ప్రతి చోట ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి, ఖరీదైన టెస్ట్ లు కూడా చేపట్టి, ఉచిత మందులు అందిస్తున్నట్లు కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వర రావు పేర్కొన్నారు. తాళ్లపూడి పి.ఎచ్.సి వద్ద ఏర్పాటు చేసిన వైద్య శిబిరం ప్రారంభించడానికి ఆయన తాళ్లపూడి వచ్చారు. దేశ వ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో చేపట్టిన స్వస్త్ నారి, సశక్త్ పరివార్ అభియాన్ అనే కార్యక్రమం కోసం ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో ఒక్క పేషేంట్ కూడా లేకపోవటం తో సిబ్బందిని ఎమ్మెల్యే ప్రశ్నించారు. కార్యక్రమానికి ఆరోగ్యసిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఏ.ఎన్.ఎమ్స్, అంగన్వాడీ కార్యకర్తలు హాజరయ్యారు. ఒక్కొక్క ఉద్యోగి కనీసం ఒకర్ని పిలిచినా 30 మంది వస్తే శిబిరం ఏర్పాటు చేసిన ఫలితం దక్కేది అని ఎమ్మెల్యే ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే తో పాటు టీడీపీ నాయకులు సిద్ధ దుర్గారావు, నరేంద్ర, అనపర్తి ప్రసాద్, కూచిపూడి గణపతి, గాంధీ, బిజెపి అధ్యక్షుడు ఇందుగుల రామకృష్ణ, తహసీల్దార్ లక్ష్మీ లావణ్య, ఎంపీడీఓ వేణుగోపాల్ రెడ్డి, డా.హరికాగుప్త, తదితరులు పాల్గొన్నారు.

మహిళా ఆరోగ్యంపై సదస్సు

విశాలాంధ్ర - గండేపల్లి : గండేపల్లి మండలం, సూరంపాలెంలోని ఆదిత్య యూనివర్సిటీ ఫార్మసీ కళాశాల, మహిళల ఆరోగ్యంపై ఒక సెమినార్‌ను నిర్వహించినట్లు డిప్యూటీ ప్రో-చాన్సలర్ డాక్టర్ ఎం శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. డాక్టర్ నిమ్మకాయల సుజనా, ఎంఎస్ (ఓబ్జి ఒ గైనకాలజీ), కన్సల్టెంట్ గైనకాలజిస్ట్, మెడికవర్ హాస్పిటల్, కాకినాడ, "మెన్స్ట్రువల్ హైజీన్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థులు, మహిళా ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొని, మాసిక చక్ర సమయంలో అనుసరించాల్సిన శుభ్రతా పద్ధతులు మరియు PCOSపై అవగాహన పొందారు. విద్యార్థులు వ్యక్తిగతంగా డాక్టర్‌తో చర్చించి తమ సందేహాలను నివృత్తి చేసుకునే అవకాశం పొందారు. విశ్వవిద్యాలయం నిర్వాహకుల తరఫున ఫార్మసీ కళాశాల డీన్ డాక్టర్ డి సతీష్ కుమార్ ఈ విలువైన అనుభవాన్ని కల్పించినందుకు మెడికవర్ హాస్పిటల్ అధికారులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

రావులపాలెం ఎంపీడీవోగా సుబ్రహ్మణ్యం

విశాలాంధ్ర - రావులపాలెం : రావులపాలెం ఎంపీడీవోగా సిహెచ్ సుబ్రహ్మణ్యం బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన రామచంద్రపురం మండల పరిషత్తు ఏవోగా పనిచేస్తూ పదోన్నతి పొంది ఇక్కడకు బదిలీపై వచ్చారు. ఈయనకు అనపర్తిలో ఏవోగా పని చేస్తూ ఎంపీడీవో బాధ్యతలు చేపట్టిన అనుభవం ఉంది. మండలంపై అవగాహన పెంచుకొని పారదర్శకంగా మండలాభివృద్ధికి కృషి చేస్తానని ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యం తెలిపారు. ఆయనకు ఎంపీడీవో కార్యాలయ ఏవో కె మంగతాయారు, సీనియర్ అసిస్టెంట్ కె శారద, జూనియర్ అసిస్టెంట్ విజయ్ తదితర ఆఫీసు ఉద్యోగులు స్వాగతం పలికి అభినందించారు. డిప్యూటీ ఎంపీడీవో ఎం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మండలంలో అందరూ పంచాయతీ కార్యదర్శులు, ఉద్యోగులు అలాగే ఎంఈఓ శ్రీనివాసరాజు ఆధ్వర్యంలో విద్యాశాఖ ఉద్యోగులు ఆయనను కలిసి పరిచయం చేసుకుని అభినందనలు తెలిపారు.

ఎయిర్‌పోర్టు బస్సు సర్వీస్ వేళల్లో మార్పులు

విశాలాంధ్ర - అమలాపురం : అమలాపురం డిపో నుండి శంషాబాద్ ఎయిర్‌పోర్టుకి వెళ్ళు సర్వీసులు-బయలుదేరు సమయాలలో స్వల్ప మార్పులు చేసినట్లు జిల్లా రవాణా అధికారి ఎస్టిపి రాఘవ కుమార్ తెలిపారు. అమలాపురం ఏపీఎస్ ఆర్టీసీ డిపో నుండి శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు ఉదయం వెళ్ళు ఏసీ సర్వీసులు యొక్క టైమింగ్స్‌లో స్వల్ప మార్పులు 17 నుండి చేయడం జరిగినది. దీనికి సంబంధించిన వివరాలు. ఉదయం 5.30 గం.లకు బయలుదేర వలసిన సర్వీస్ నెంబర్ 2456, 5.00 గం.లకు,7.30 గం.లకు బయలుదేర వలసిన సర్వీస్ నెంబర్ 23545 7.00 గం.లకు మరియు 12.30 గం.లకు బయలుదేర వలసిన సర్వీస్ నెంబర్ 23507 12.00 గం.లకు మార్పు చేసినట్టుగా, సమయాల్లో చేసిన మార్పులను ప్రయాణికులు గమనించి సద్వినియోగం చేసుకోవాలని డా బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రజా రవాణా అధికారి ఎస్‌టి పి రాఘవకుమార్ తెలియపరిచారు.

విశ్వాన్ని సృష్టించిన ఇంజనీర్ విశ్వకర్మ : జేసీ

విశాలాంధ్ర - అమలాపురం : విశ్వాన్ని సృష్టించిన ఇంజనీరే విశ్వకర్మ అని జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిశాంతి పేర్కొన్నారు. బుధవారం వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ విశ్వబ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ విశ్వకర్మ జయంతోత్సవాలను స్థానిక కలెక్టరేట్ నందు అధికారులు కుల పెద్దలతో ప్రభుత్వపరంగా ఆయన చిత్రపటానికి పూల దండలువేసి నివాళులర్పించారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో ప్రతి పనికి విశ్వ కర్మ ప్రేరణ ఉందని, స్ఫూర్తి ప్రదాత విశ్వకర్మ మహర్షి చూపిన మార్గాన్ని అనుసరించాలన్నారు. వాస్తు శిల్పి యంత్ర పరికరాలు ఆవిష్కరణలతో ప్రపంచ శిల్పిగా విశ్వకర్మ పేరుగాంచారన్నారు. రైతు అన్నాన్ని అందిస్తాడని కార్మికుడు శ్రమ ద్వారా ఉత్పత్తులను తయారు చేస్తారని, శిల్పి తన కలం ద్వారా సాంస్కృతిక సాంప్రదా యాలను కాపాడుతూ ప్రేరణగా నిలుస్తారని, సమాజంలో నూతన ఆవిష్కరణలకు ఉపయోగపడే పనులను విశ్వకర్మ స్ఫూర్తితో చేపట్టాలని ఆమె సూచించారు. హిందూ పురాణాల ప్రకారం విశ్వకర్మ స్వయంభుగా ప్రపంచ సృష్టికర్తగా పరిగణి స్తారన్నారు. కృష్ణుడు పాలించిన పవిత్రమైన ద్వారకా నగరాన్ని, పాండవుల కోసం ఇంద్రప్రస్థ రాజభవనాన్ని నిర్మించడంతో పాటుగా దేవతలకు అనేక అద్భుతమైన ఆయుధాలను విశ్వకర్మ తయారు చేశాడన్నారు. భారత ప్రధాన మంత్రి మోదీ పుట్టిన రోజు ఇదే రోజు, ఆరోగ్యరంగంలో రోగులకు భద్రతపై అవగాహన కోసం డబ్ల్యూహెచ్ఓ నిర్ణయించిన అంతర్జాతీయ దినోత్సవం. ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకాన్ని ప్రవేశ పెట్టి లక్షలాది మందికి రాయితీలతో కూడిన ఉపాధిని కల్పిస్తూ ఆత్మ నిర్భర్ మేడిన్ ఇండియా వంటి పలు సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టి వీరి ద్వారా తయారు చేయబడిన ఉత్పత్తులకు ఆన్‌లైన్ మార్కెటింగ్ సదుపాయాలు కల్పించడం జరుగుతుందని ఆ దిశగా విశ్వబ్రాహ్మణ సంఘాలవారు ఆ యొక్క అవకాశాలను అంది పుచ్చుకొని పూర్వపు సంస్కృతి సాంప్రదాయ వస్తువుల తయారీ ద్వారా ఈ రంగానికి పూర్వ వైభవం తీసుకుని రావాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్య క్రమంలో బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ పి జ్యోతిలక్ష్మి, దేవి, ఏవో కాశీ విశ్వేశ్వరరావు, జిల్లా మత్స్యశాఖ అధికారి శ్రీనివాసరావు, కుల పెద్దలు, ఏ వేణుగోపాల్, పి చిదంబరాచారి, బి మణి శ్రీకాంత్, వి సత్యనారాయణ, పి వెంకట రమణ, బి ప్రకాష్, కే రమణ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో భాగస్వాములు కావాలి : ఎమ్మెల్యే నానాజీ

విశాలాంధ్ర - కరప : మండలాన్ని అభివృద్ధి పదంలో నడిపించేందుకు అందరూ భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే పంతం నానాజీ పేర్కొన్నారు. బుధవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు ఎంపిపి శ్రీలక్ష్మి సత్తిబాబు అధ్యక్షతన, డిప్యూటీ ఎంపీడీవో ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం నిర్వహించగా ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. శాఖలవారీగా మండల ప్రగతిని అధికారులు వివరించారు. ఏఓ సత్య మాట్లాడుతూ రైతులకు యూరియా అందుబాటులో ఉందని, హార్టికల్చర్ ద్వారా పామాయిల్ మొక్కలు రైతులకు సబ్సిడీపై అందిస్తున్నామని ఆమె పేర్కొన్నారు. వైద్య అధికారులన ప్రగతిపై ఎమ్మెల్యే వివరణ కోరగా ఈ మధ్యకాలంలో క్యాన్సర్ వ్యాధి బారిన పడకుండా ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నామని వైద్యాధికారి తెలిపారు. మహిళల్లో గర్భాశయ క్యాన్సర్ వలన మరణాల సంభవించకుండా మొదట్లోనే వాటిని చూపించుకున్నట్లయితే సమూలంగా వ్యాధి తీవ్రతను తగ్గించవచ్చని ఆయన పేర్కొన్నారు. కొత్తగా ఐదు విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్‌లు వివిధ గ్రామాలలో వేయడం జరుగుతుందని ఎలక్ట్రికల్ ఏఈ సానా ఈశ్వర్ ప్రసాద్ తెలిపారు. మండలంలో 34 మోడల్ ప్రైమరీ స్కూల్స్, మూడు హైస్కూల్స్ మంజూరు చేయుట జరిగిందని ఎంఈఓ 2 సత్యనారాయణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ దుర్గాప్రసాద్, ఆర్‌డబ్ల్యూఎస్ వర్ధన్, హౌసింగ్ డిఇ నాగబాబు, పంచాయతీ రాజ్ జెఇ శైలజ, ఏపిఎం దేవి, సర్పంచ్‌లు, ఎంపిటిసీలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

నేడు వీఆర్ఏల ధర్నా

విశాలాంధ్ర - పెద్దాపురం : గ్రామ రెవెన్యూ సహాయ అధికారులు (వీఆర్ఏ)ల సమస్యల పరిష్కారం కోరుతూ ఈ నెల 18 నుంచి 21 వరకు చేపట్టే ఆందోళనకు తాము సిద్ధంగా ఉన్నామని పెద్దాపురం వీఆర్ఏల అసోసియేషన్ ప్రకటించింది. రాష్ట్ర యూనియన్ పిలుపులో భాగంగా బుధవారం స్థానిక తహసీల్దార్, పోలీస్ అధికారులకె వీఆర్ఏలు వినతిపత్రాలు అందజేశారు. తాము 18 నుంచి ధర్నాలో పాల్గొంటామని వీఆర్ఏలు ముందస్తుగా అధికారులకు తమ వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వీఆర్ఏ సంఘం నాయకులు దువ్వాపు వీరబాబు, సుందరపల్లి రామలింగేశ్వరరావు, నూకతట్టు వెంకటరమణ మాట్లాడుతూ వీఆర్ఏలకు పేస్కేల్ అమలు చెయ్యాలని. అర్హులైన వీఆర్ఏలకు వీఆర్ఓ, అటెండర్, వాచ్‌మెన్, డ్రైవర్లుగా పదోన్నతి కల్పించాలని, నామినీ వీఆర్ఏలను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేస్తూ ధర్నాలు చేపడతున్నామన్నారు. ఈ నెల 18, 19 తేదీల్లో స్థానిక తహీసల్దార్ కార్యాలయం, 20న ఆర్డీఓ కార్యాలయం, 21న జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద శాంతియుద్ధ ధర్నా కార్యక్రమం చేపడుతుమన్నారు.

ఏయిడ్స్ నివారణపై అవగాహన

విశాలాంధ్ర - కాకినాడ రురల్ : కాకినాడ జిల్లా కాకినాడ అర్బన్ మండలంలో హెచ్ఐవి ఎయిడ్స్ నివారణలో భాగంగా చేంజస్ ప్రాజెక్టు అవగాహనా కార్యక్రమం నిర్వహించే నేపథ్యంలో బుధవారం చేంజెస్ కమ్యూనిటీ సభ్యులు మరియు యువజనసమూహం అధికంగా ఉండే ప్రాంతాలలో "ఇంటెన్సిఫైడ్ ఐఈసీ అవేర్‌నెస్ క్యాంపెయిన్ 2025" కార్యక్రమ ఆవశ్యకతను వివరించారు. చేంజెస్ సంస్థ ఆధ్వర్యంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ పుష్పా కుమారి ఆదేశాలు మేరకు హెచ్ఐవి ఎయిడ్స్ లైంగిక వ్యాధులపై అవగాహన కార్యక్రమును ఏర్పాటు చేయడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ మరియు జిల్లా ఎయిడ్స్ నియంత్రణ యూనిట్ పర్యవేక్షణలో హైరిస్క్ ఏరియాలో లైంగిక ఆరోగ్యం పట్ల అవగాహన కార్యక్రమం జరిగింది. దీనిలో భాగంగా కాకినాడ పోర్ట్ రైల్వే స్టేషన్, మరియు కాకినాడ టౌన్ రైల్వే స్టేషన్ వద్ద ప్రాజెక్టు మేనేజర్ దుర్గా భవాని హెచ్ఐవి, ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది? ఎలా వ్యాపించును, హెచ్ఐవి, ఎయిడ్స్ రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, హెచ్ఐవి, ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఎలాగా సమాజములో కలసి జీవించాలన్నారు. హెచ్ఐవి, ఎయిడ్స్, క్షయ వ్యాధి సంబంధం గూర్చి, సుఖ వ్యాధులు మరియు చికిత్స గూర్చి,కండోమ్ ఉపయోగము, హెచ్ఐవి, ఎయిడ్స్ చట్టం 2017, ఏఆర్‌టి మందుల లభ్యత, నాకో యాప్, టోల్ ఫ్రీ నెంబర్ 1097 గురించి ప్రయాణికులకుకు తెలిపారు. కమ్యూనిటీ సభ్యులు నారాయుడు, సుశీల, నాగదుర్గ పాల్గొన్నారు.

ప్రజారోగ్యానికి ప్రాధాన్యత : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - రావులపాలెం : ప్రజారోగ్యానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. రావులపాలెం క్యాంప్ కార్యాలయం వద్ద బుధవారం జరిగిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేదలకు అండగా నిలుస్తున్నారని, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందించడంలో దేశంలోనే ముందున్నారన్నారు. కొత్తపేట నియోజకవర్గంలో నాలుగు మండలాలకు కలిపి మొత్తం 40 మందికి రూ.19,64,157లు నేడు సహాయంగా అందించామని తెలిపారు. కూటమి అధికారంలోకి వచ్చాక గత 15 నెలల కాలంలోనే 19 దఫాలుగా 474 మందికి రూ. 3.70కోట్లు సీఎం రిలీఫ్ ఫండ్ కింద చెక్కులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. సెప్టెంబర్ నెలలో గత పదిహేను రోజుల్లో సహాయ నిధి చెక్కుల పంపిణీ జరగడం ఇది రెండవసారని గుర్తుచేశారు. కార్యక్రమంలో భాగంగా ఆత్రేయపురం మండలానికి చెందిన 8 మందికి రూ.3,24,513లు, రావులపాలెం మండలానికి చెందిన 13 మందికి రూ.6,20,484లు, కొత్తపేట మండలానికి చెందిన 12 మందికి రూ.5,83,396లు, ఆలమూరు మండలానికి చెందిన 7 గురికి రూ.4,35,764లు మొత్తం 40 మందికి రూ.19,64,157ల విలువైన చెక్కులను ఆయన పంపిణీ చేశారు.

చేతి వృత్తుల విభాగం అధ్యక్షుడిగా శ్రీనివాస్

విశాలాంధ్ర - పెదపూడి : వైసీపీ అనపర్తి నియోజకవర్గ చేతి వృత్తుల విభాగం అధ్యక్షుడిగా నిడదవోలు శ్రీనివాస్ నియమితులయ్యారు. బుధవారం మాజీ ముఖ్యమంత్రి, పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు బిక్కవోలు మండలం కాపవరంకు చెందిన నిడదవోలు శ్రీనివాస్ నియమితులయ్యారు. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి శ్రీనివాస్‌ను సత్కరించి, అభినందించారు. ఈ కార్యక్రమంలో పోతుల ప్రసాద్ రెడ్డి, మారెళ్ళ భీష్ముడు, బొడ్డు ముత్యాల రావు, సత్యంశెట్టు వెంకటరమణ, పోసిన గోపాలకృష్ణ, గంగులూరి సూరిబాబు పాల్గొన్నారు

ఒరిజినల్ దస్తావేజు పోయినవి

నేను, పేపకాయల సత్యనారాయణ, తండ్రి: సాంబమూర్తి (లేటు), డోరు నం.3-70, ఐ.పంగిడి-534342, గ్రామ నివాశితుడను. నాయొక్క ఇంటి స్థలములకు చెందిన, కొవ్వూరు సబ్ రిజిస్టర్ ఆఫీసు నందు, డాక్యుమెంట్ నం. 2775/2019 మరియు డాక్యుమెంట్ నం. 2776/2019రు తో రిజిష్టర్ కాబడిన, ఐ.పంగిడి గ్రామ పంచాయతీ పరిధిలోని, ఆర్.యస్.నం. 186/3 రు చెందిన రెండు ఒరిజినల్ దస్తావేజులు, ది. 09.09.2025 తేదీన, ఐ.పంగిడి గ్రామం నందు సదరు దస్తావేజులను జిరాక్సు తీసుకొనుటకు ప్రయత్నించుచున్న సందర్భంలో పోయినది. కావున ఎవరికైనా సదరు ఒరిజినల్ డాక్యుమెంట్స్ దొరికినచో, దయచేసి పై అడ్రస్ నందు ఇవ్వగలరు. లేదా నాఫోన్ నం. 93468 3377రు నకు సమాచారం అందించగలరు.

పేపకాయల సత్యనారాయణ,
తండ్రి (లేటు) సాంబమూర్తి
డోర్ నెం: 3-70, ఐ.పంగిడి, కొవ్వూరు మండలం
ఫోన్ నెం: 93468 3377

కార్పొరేట్ క్రికెట్‌కప్-2025 లోగో ఆవిష్కరణ

విశాలాంధ్ర - రాజమండ్రి సిటీ : కార్పొరేట్ (క్రికెట్) కప్-2025ను రాజమండ్రిలో భారీ స్థాయిలో నిర్వహిస్తున్నట్లు కప్ నిర్వహణ ప్రధాన స్పాన్సర్ సోనూస్ సాఫ్టవేర్ సొల్యూషన్స్ వ్యవస్థాపకులు,సీఈవో డాక్టర్ జేమ్స్ వాట్ కొమ్ము చెప్పారు. స్థానిక షెల్టాన్ హోటల్ లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన కప్ లోగోను ఆవిష్కరించారు. అలాగే టీం డ్రా తీసి మూడు గ్రూపులుగా విభజించారు.ఈ పోటీలు ఎస్పీ గ్రౌండ్‌లో జరుగుతాయని నిర్వాహకులు ప్రకటించారు. అనంతరం డాక్టర్ జేమ్స్ వాట్ కొమ్ము మాట్లాడుతూ ఈ పోటీలో 15 టీంలు తలపడుతున్నాయని చెప్పారు. వచ్చే ఏడాది నెక్స్ట్ లెవెల్‌లో 20 టీంలతో నిర్వహిస్తామని ప్రకటించారు. పూల్-ఎలో ఎన్.కె. వారియర్స్, యుబిఐ(యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా), ఎస్పీ.ఎలెవన్ (పోలీసు), ఆర్ జి.ఎల్.(ఎన్జీవోస్), ఈస్టు గోదావరి టైటాన్స్ (ఎడ్యుకేషన్ డిపార్ట్ మెంట్). పూల్-బిలో ఎయిర్ పోర్టు వారియర్స్, ఇన్సూరెన్స్ ఎలెవన్, ఓఎన్జీసీ లెజెండ్స్,ఎస్.బి.ఐ. స్టార్స్,సోనూస్ సాఫ్టేర్. పూల్-సిలో..ఈస్టర్న్ పవర్, కలెక్టర్స్ ఎలెవన్,సిఏ స్పార్టన్స్,అడ్వకేట్స్ ఎలెవన్,జియో వారియర్స్ జట్లు ఉన్నట్లు ఆయన తెలిపారు.

మహిళలకు ఆరోగ్యంపై అవగాహన ఉండాలి : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం రాచపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద స్థానిక ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ చేతుల మీదుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మక చేపట్టిన స్వస్త్ నారీ-సశక్త్ పరివార్ అభియాన్ (ఆరోగ్యవంతమైన మహిళ-శక్తిమంతమైన కుటుంబం) రిబ్బన్‌కట్ చేసి, జ్యోతి ప్రజ్వల వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆస్పత్రి ప్రాంగణంలో వైద్య ఆరోగ్యశాఖ మరియు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ మహిళలకు ఆరోగ్యంపై అవగాహన పెంచడం, పోషకాహార ప్రాధాన్యత గురించి వివరించడం, తల్లీబిడ్డల ఆరోగ్యం వంటి అంశాలను వైద్య బృందం ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేస్తూ ఉండాలని కోరారు. ఆసుపత్రికి వచ్చే పేషెంట్లకు మెరుగైన వైద్యం సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ టిడిఆర్ పద్మావతి, అన్నవరం దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ మాజీ మెంబర్ బుద్ధరాజు గోపిరాజు, బిజెపి నియోజవర్గ నేత సింగిలిదేవి సత్తిరాజు, సిబిఎన్ ఆర్మీ నియోజకవర్గ కోఆర్డినేటర్ యళ్ళ జగదీష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సుంకర సోమరాజు, సుబ్బారెడ్డి ప్రాజెక్ట్ సాగర్ చైర్మన్ ఇళ్ల అప్పారావు, గ్రామ పంచాయతీ కార్యదర్శి లక్ష్మీనారాయణ, ఐసిడిఎస్ సూపర్వైజర్స్ వరలక్ష్మి పాల్గొన్నారు.

డంపింగ్ యార్డుల్లో చెత్తను తొలగిస్తాం : మంత్రి నారాయణ

విశాలాంధ్ర ప్రతినిధి - ఏలూరు : రాష్ట్రంలోని పురపాలక సంఘాల్లో ఉన్న డంపింగ్ యార్డ్ ల్లో లక్షల టన్నులకొద్దీ పేరుకుపోయిన చెత్తను పూర్తిగా తొలగిస్తామని రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ స్పష్టం చేశారు. వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల రాష్ట్రంలోని డంపింగ్ యార్డులలో 85 లక్షల మెట్రిక్ టన్నుల చెత్త పేరుకు పోయిందని విమర్శించారు. బుధవారం ఏలూరు నగరపాలక సంస్థ పరిధిలోని పోణంగి ఉన్న డంపింగ్ యార్డును మంత్రి నారాయణ జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి, ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య, నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు, వివిధ ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి పరిశీలించారు. కేంద్రంలో ఘన వ్యర్థాల నిర్వహణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, అక్టోబర్, 2వ తేదీ నాటికి డంపింగ్ యార్డ్‌లో చెత్తను పూర్తిస్థాయిలో నిర్వహణ చేసి తొలగించాలన్నారు. గత ప్రభుత్వం చెత్త మీద ప్రజల నుండి పన్ను వసూలు చేసి, కనీసం చెత్తను తొలగించలేదన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే నాటికి రాష్ట్రంలో 85 లక్షల మెట్రిక్ టన్నుల చెత్త డంపింగ్ యార్డుల్లో పేరుకు పోయాయన్నా యన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పారిశుద్ధ్యానికి అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నారని, మచిలీపట్టణంలో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి అక్కడ పేరుకుపోయిన చెత్తను పరిశీలించి రాష్ట్రంలోని డంపింగ్ యార్డుల పేరుకుపోయిన చెత్తను వెంటనే తొలగించేందుకు నిర్ణయం తీసుకున్నారన్నారు. రోజుకి 35 వేల టన్నుల నుండి 50 వేల టన్నుల వరకు చెత్తను తొలగించాలని ప్రణాళికలతో ముందుకు వెళ్లామన్నారు. ఇది డంపింగ్ యార్డులలో భూమి పైన కనిపించే చెత్త మాత్రమేనని, భూమిలోపల మరో 15 లక్షల టన్నుల వరకు చెత్త ఉంటుందన్నారు. దీనిని నవంబర్ నెలాఖరు నాటికి తొలగించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఏలూరు నగరంలో తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే నాటికి 85 వేల టన్నుల చెత్త నిల్వలు ఉన్నాయని, ఇంతవరకు 36 వేల టన్నుల చెత్తను నిర్వహణ చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం రోజుకు 900 టన్నుల చెత్తను నిర్వహణ చేసి తొలగిస్తున్నారని, దానిని 1200 టన్నులకు పెంచాలని కాంట్రాక్టర్‌కు సూచించడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ గత ప్రభుత్వం డంపింగ్ యార్డులో వ్యర్థాలను శాస్త్రీయంగా నిర్వహణ చేయకుండా కాల్చి, పర్యావరణానికి విఘాతం కలిగించడంతో పాటు ఈ ప్రాంత ప్రజలు కాలుష్యం బారిన పడేలా చేశారన్నారు. తమ ప్రభుత్వం ఘన వ్యర్థాలను శాస్త్రీయం నిర్వహణ చేసి, అనంతరం వచ్చే బయో సోయిల్ పంటలకు ఎరువులుగా వినియోగించుకునేలా చేస్తున్నామన్నారు. ఏలూరు నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు మాట్లాడుతూ ఏలూరు డంపింగ్ యార్డ్ లో ఉన్న ఘన వ్యర్ధాలలో 63 శాతం నిర్వహణ చేయడం జరిగిందని, రాష్ట్ర ముఖ్యమంత్రి ఆశయాల మేరకు అక్టోబర్ 2 నాటికి పూర్తిస్థాయిలో ఘన వ్యర్థాల నిర్వహణ చేసి డంపింగ్ యార్డులో చెత్త నిల్వలను పూర్తిస్థాయిలో తొలగిస్తామన్నారు. మంత్రి వెంట ఆర్డీఓ అచ్యుత్ అంబరీష్, ఏలూరు నగరపాలక సంస్థ కమీషనర్ ఏ.భాను ప్రతాప్, డిప్యూటీ మేయర్ పప్పు ఉమా మహేశ్వరరావు, కోఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్.పెదబాబు, ఏలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ మామిళ్లపల్లి పార్థసారధి, ఏలూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సృష్టికర్త, శిల్పకళా నిపుణులు విశ్వకర్మ : కేంద్ర మంత్రి

విశాలాంధ్ర -భీమవరం: నైపుణ్యం కలిగిన వృత్తి నిపుణులకు సమాజంలో ఎల్లప్పుడూ విశేష గౌరవం ఉంటుందని, చేతి వృత్తులకు కేంద్ర ప్రభుత్వం రూ.13 వేల కోట్లు బడ్జెట్లో కేటాయించడం జరిగిందని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ అన్నారు. బుధవారం ఆకువీడు కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో జరిగిన విశ్వకర్మ జయంతి వేడుకలలో పాల్గొన్న కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ, రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి కనుమూరి రఘురామ కృష్ణంరాజు, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ముందుగా విశ్వకర్మ చిత్రపటానికి పూలమాల నివాళులర్పించారు. విరాట్ విశ్వకర్మ జయంతి సందర్భంగా జిల్లా ప్రజలకు వారు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేంద్ర మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ మాట్లాడుతూ ప్రపంచానికి సృష్టికర్త, శిల్పకళా నిపుణుడు, వాస్తుశాస్త్ర పితామహుడుగా గౌరవింపబడే విశ్వకర్మ మహర్షి స్ఫూర్తి మనందరికీ మార్గదర్శకం అని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం 2023 బడ్జెట్లో చేతివృత్తులదారులకు రూ.13 వేల కోట్లను కేటాయించడం జరిగిందన్నారు. 18 రకాల చేతివృత్తులను భారత ప్రభుత్వం గుర్తించడం జరిగిందన్నారు. కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ప్రపంచానికి సృష్టికర్త, శిల్పకళా నిపుణుడు, వాస్తుశాస్త్ర పితామహుడు గా గౌరవింపబడే విశ్వకర్మ మహర్షి స్ఫూర్తి మనందరికీ మార్గదర్శకం అని పేర్కొన్నారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

శరవేగంగా అభివృద్ధి పనులు : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - ఆత్రేయపురం : కోనసీమ తిరుమలగా ప్రసిద్ధి చెందిన వాడపల్లి వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో భక్తుల సౌకర్యార్థం శరవేగంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వెల్లడించారు. బుధవారం ఆయన ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు. వకుళమాత అన్నదాన భవన కేంద్రం, కోనేరు, పార్కింగ్ స్థలాలను ఆయన పరిశీలించి, అన్నదాన కేంద్రంలో భక్తులతో మాట్లాడుతూ అన్న ప్రసాదాలపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ గత శనివారం రెండవ శనివారం కావడంతో లక్షకు పైగా భక్తులు వాడపల్లికి తరలివచ్చారని, రికార్డు స్థాయిలో ఆదాయం దేవస్థానానికి లభించిందని తెలిపారు. భక్తుల రద్దీ పెరుగుతున్న నేపథ్యంలో స్లాట్ విధానం, ద్వారబంధాల విస్తరణ, చిన్నారులు మరియు తల్లులకు ప్రత్యేక స్లాట్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అక్టోబర్ 10వ తేదీ నుంచి వాడపల్లిలో బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయన్నారు. ఇందులో సెంట్రలైజ్డ్ కిచెన్, డైనింగ్ మెటీరియల్స్ కోసం పశ్చిమగోదావరి రైస్ మిల్లర్స్ అసోసియేషన్, భారతీయ

విద్యా భవన్ నిధులు అందించనున్నట్లు తెలిపారు. అదనంగా రూ.1.25 కోట్లతో డార్మిటరీ నిర్మాణం, రూ.12 కోట్లతో 54 గదులు మరియు నాలుగు డార్మిటరీలు నిర్మాణానికి ప్రతిపాదనలు పెండింగ్‌లో ఉన్నట్లు చెప్పారు. భక్తుల దర్శనానికి తిరుమల తరహాలో కంపార్ట్మెంట్లు, స్లాట్ల విధానం అమలు చేయడానికి రూ.14 కోట్ల వ్యయంతో డిజైన్లు రూపొందిస్తున్నట్లు ఎమ్మెల్యే వివరించారు. అదనంగా రథశాల నిర్మాణం, కోనేరు అభివృద్ధి, నాలుగు మాడవీధుల విస్తరణ, రావుల పాలెం గౌతమి బ్రిడ్జి వరకు కొత్త రహదారి నిర్మాణానికి కృషి చేస్తున్నట్లు వివరించారు. ఈ పనుల కోసం రుడా, రాజ్యసభ సభ్యులు సానా సతీష్ సహకారం కోరినట్లు తెలిపారు. వాడపల్లి ప్రాంతంలో పర్యాటక ప్రాజెక్టులను కూడా ప్రోత్సహించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు స్పష్టం చేశారు.

ఘనంగా విశ్వకర్మ జయంతి

విశాలాంధ్ర - రాజమండ్రి సిటీ : విశ్వకర్మ జయంతిని పురస్కరించుకుని జిల్లా పోలీస్ కార్యాలయంలో బుధవారం జిల్లా పోలీసు అధికారులు , సిబ్బంది భగవాన్ విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అడిషనల్ ఎస్పి ఎన్ .బి.ఎం మురళీకృష్ణ మాట్లాడుతూ...దేవ వాస్తుశిల్పి విశ్వకర్మ ఆశీస్సులతో సకల నైపుణ్యాలు కలిగిన కళాకారులు, హస్త కళాకారులకు, విశ్వబ్రాహ్మణ సోదర, సోదరీ మణులందరికీ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ(లా అండ్ ఆర్డర్) ఏ.వి సుబ్బరాజు , అడిషనల్ ఎస్పి(క్రైమ్స్) యల్. అర్జున్ , అడిషనల్ ఎస్పీ (ఏ.ఆర్) ఎల్. చెంచి రెడ్డి , డి.ఎస్.పి(ఎస్ బి) బి. రామకృష్ణ , డి.ఎస్.పి (ఏఆర్) రవి కుమార్ , ఇన్స్పెక్టర్లు, ఆర్ఐలు, అధికారులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం

విశాలాంధ్ర - రాజమండ్రి సిటీ : భారత ప్రధాని నరేంద్ర మోదీ పుట్టిన రోజును పురస్కరించుకుని బీజేపీ తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు పిక్కి నాగేంద్ర ఆధ్వర్యంలో బీజేపీ జిల్లా కార్యాలయంలో బుధవారం విశ్వకర్మ జయంతి, రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో ముఖ్య అతిథులుగా ఎంపి శ్రీమతి పురంధేశ్వరి , ఎంఎల్‌సి సోము వీర్రాజు , ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో రాజమండ్రి పార్లమెంటు సభ్యురాలు శ్రీమతి పురంధేశ్వరి స్వయంగా రక్తదానం చేయడం అందరికీ ప్రేరణ కలిగించిందన్నారు. ఈ కార్యక్రమంలో బొమ్మల దత్తు, రాజమండ్రి అసెంబ్లీ కన్వీనర్ యనమల రంగబాబు ,అడబాల రామకృష్ణ , రేలంగి శ్రీదేవి , రాజమండ్రి జిల్లా మీడియా ఇంచార్జ్ వీరాంజనేయులు, శెట్టిపల్లి శివ నాగరాజు మోహిని బండి ప్రసాద్ అడపా వరప్రసాద్ , నెల్ల ప్రసాద్ పాల్గొన్నారు

మత్స్యకార కుటుంబాలకు పరిహార అందించేందుకు చర్యలు

విశాలాంధ్ర - కాకినాడ : చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు మరణించిన మత్స్యకారుల కుటుంబాలకు పరిహారం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు కాకినాడ పార్లమెంట్ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ గడిచిన ఇదేళ్లలో కాకినాడ జిల్లాలో 18 మంది మత్స్యకారులు వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు మరణించారని, గ్రూప్ యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ స్కీమ్ (GAIS) ద్వారా బాధిత కుటుంబాలకు తక్షణం పరిహారం విడుదల చేయాలని రాష్ట్ర మంత్రి అచ్చెనాయుడు నాయుడు, మత్స్య శాఖ కమిషనర్‌కు లేఖలు రాసినట్లు ఎంపీ ఉదయ్ తెలిపారు. గత వైసిపి ప్రభుత్వం మత్స్యకార కుటుంబాలకు పరిహారం ఇవ్వకుండా మోసం చేసిందన్నారు. పరిహారం కోసం మత్స్యకారుల కుటుంబాలతో పాటు, మత్స్యకార నాయకులు వ్యక్తిగతంగా విజ్ఞప్తి చేయగా, జిల్లా మత్స్యశాఖ అధికారులతో మాట్లాడి గత ఐదు ఏళ్లలో వేటకు వెళ్లి మరణించిన మత్స్యకారుల వివరాలు సేకరించడం జరిగిందన్నారు. త్వరితగతిన పరిహారం విడుదలకు తనవంతు కృషి చేస్తానని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు.